ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఖ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
శుక్రవారం 25 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 210 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బ్యాంక్ ఆఫ్ బరోడా కోటి విరాళం



## ఉద్యోగుల సమస్యలపై
# కేబినేట్ సబ్ కమిటీ
### సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షుడిగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా.. కె.కేశవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్ డీఏలపై శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటించ నున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. దీపావళి తర్వాత శాఖల వారీగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై చర్చిస్తుందని సీఎం తెలిపారు. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

## ఉద్యోగ సంఘాల జెఏసితో
# సీఎం భేటీ
### పలు అంశాలపై ప్రతినిధులతో సిఎం చర్చ



## తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు
# కీలకమైన నిర్ణయం
### సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు

**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):** తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే



## వరంగల్‌లో రైల్
# మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్
### రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు
### యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు
### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు.

## సింగరేణి కార్మికులకు
# దీపావళి బోనస్
### రూ.358 కోట్ల విడుదల కు సింగరేణికి భట్టి ఆదేశం
### గతం కన్నా 50 కోట్లు అదనమని వెల్లడి





**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):** దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు.

## రాహుల్ ఆలోచనలకు భిన్నంగా
# రాష్ట్ర కాంగ్రెస్
### ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం
### ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు
### పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా
### ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన



## తెలంగాణలో పెట్టుబడులకు
# జర్మనీ ఆసక్తి
### శ్రీధర్‌బాబుతో రైన్‌ల్యాండ్ ప్రతినిధి బృందం భేటీ



**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):** తెలంగాణలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్‌ల్యాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్‌ల్యాండ్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయింది. రైన్‌ల్యాండ్ మంత్రి డానియెల్ బృందం, చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కలిసి పెట్టుబడులపై మంత్రితో చర్చించారు. ఫార్మా ఉత్పత్తులు, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్టీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు కావడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చించారు. సులభతర వాణిజ్య విధానాలు,


# రాహుల్ ఆలోచనలకు భిన్నంగా రాష్ట్ర కాంగ్రెస్

**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):**
కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఏఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు.
ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొన్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరఫున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.
నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు.
సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా.. సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా.. దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# కెనడా ప్రధాని ట్రూడోపై అసంతృప్తి జ్వాల

**వివాదమవుతున్న పలు నిర్ణయాలు**
**సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిరసన గళం**
**వచ్చే ఎన్నికల్లో విజయం అనుమానమన్న సర్వే**


న్యూఢిల్లీ,అక్టోబర్24: కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రకటనలు దేశంలో తీవ్ర అసంతృప్తిని కలుగ చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ వ్యతిరేక వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అందుకే ఆయన రాజీనామా చేయాలని 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఓ క్లోజ్డ్‌డోర్ సమావేశం నిర్వహించింది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతినడానికి ప్రధాని ట్రూడో వైఖరే కారణమని అందులో సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనిపై ట్రూడో సన్నిహితుడిగా పేరున్న ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ ఇది చాలా రోజులుగా నలుగుతున్న విషయం. ప్రజలు దీనిని బయటపెట్టడం అవసరం. ఎన్నికల్లో ఏం జరిగింది అనే విషయాన్ని ఎంపీలు నిజాయతీగా ప్రధానికి వెల్లడించారు. ఆయనకు వినడం ఇష్టం ఉన్నా లేకపోయినా వారు మాత్రం చెప్పేశారని రిపోర్టర్ల వద్ద వ్యాఖ్యానించారు. ట్రూడో
రాజీనామా చేయాలన్న లేఖపై మొత్తం 153 మంది ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని కెనడా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. అక్టోబర్ 28 వరకు డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి ఇది మరింత సవాలుగా మారనుంది. జూన్, సెప్టెంబర్ ఎన్నికల్లో లిబరల్స్ బలమైన రెండు స్థానాలను కోల్పోయారు. అంతేకాదు.. పార్టీ వచ్చే ఎన్నికలకు చేసే సన్నాహాలు కూడా దారుణంగా ఉన్నాయని ఎంపీలు అభిప్రాయపడ్డారు. పార్టీ ఎంపీ ఎరిస్కిన్ స్మిత్ మాట్లాడుతూ పరిస్థితులను చక్కదిద్దడానికి ట్రూడోకు ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. మీ సహచరులు అసంతృప్తి వ్యక్తంచేసినప్పుడు దానిని వినడం చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశ సమయంలో ట్రూడో విలేకర్లతో మాట్లాడుతూ తాము బలంగా, సమష్టిగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలకు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు. చాలాకాలం లిబరల్స్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడిపిన ఎన్‌డీపీ కూడా ఈసారి బ్రిటిష్ కొలంబియా ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతింది. అక్కడ కన్జర్వేటివ్ పార్టీ ఎవరూ ఊహించని స్థాయిలో బలపడింది. ఇటీవల నానోస్ రీసెర్చ్ సర్వేలో అక్టోబర్ 15 నాటికి ప్రజల్లో 39శాతం మద్దతు కన్జర్వేటివ్‌లకు ఉండగా.. లిబరల్స్‌కు కేవలం 23శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. ఇక న్యూడెమోక్రాట్స్‌కు 21శాతం మంది సానుకూలంగా ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకొని భారత ప్రభుత్వ ఏజెంట్లు పనిచేస్తున్నారని, వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగులతో సంబంధాలున్నాయని కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమవద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల అంగీకరించారు. ఈ ఆరోపణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇదిలావుంటే వలసల నియంత్రణకు కెనడా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశంలోకి అనుమతించే వలసదారుల సంఖ్యను భారీగా తగ్గించేందుకు సిద్ధమైంది. మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి వార్తాపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాల ప్రకారం.. 2024లో 4,85,000 మందిని శాశ్వత నివాసితులుగా కెనడా గుర్తించింది. అయితే, 2025లో ఈ సంఖ్య 3,80,000లకు మాత్రమే పరిమితం చేసింది. 2027 నాటికి 3,65,000 మందికి మాత్రమే ప్రవేశం కల్పించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నాం. కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకురానున్నాం. నియామకాల విషయంలో కంపెనీలు స్థానికులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదో



వెల్లడించాల్సి ఉంటుంది' అని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏడాది కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో చేపట్టిన సర్వేల్లో ట్రూడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వం వెనకంజలో ఉంది. వలసల కారణంగా నిరుద్యోగం పెరిగి పోతుండటంతో పాటు, దేశీయంగా ఇళ్ల కొరత విపరీతంగా ఉంది. దీంతో అధికార ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఇటీవల విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు, వర్కర్లకు పని అనుమతులపై మరిన్ని ఆంక్షలు తీసుకురానున్నట్లు ప్రకటించింది. తాజాగా వలసదారుల సంఖ్యను తగ్గించేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# బాణాసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్24: నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన ్ర÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు




చేసుకోవచ్చున్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# శ్రీశైలానికి వరదప్రవాహం

## నాలుగు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటి విడుదల

**శ్రీశైలం,అక్టోబర్24:**
శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. గురువారం ఉదయం ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 41,590 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 28,92 క్యూసెక్కులు వరద వస్తున్నది. అలాగే సుంకేశుల నుంచి 1,18,776 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తున్నది. కాగా, సాయంత్రం వరకు రిజర్వాయర్‌కి 1,89,328 క్యూసెక్కుల నీరు ఇన్‌ఎ÷-లో వచ్చి చేరుతున్నది. ఈ క్రమంలో నాలుగు గేట్లను ఎత్తి 1,12,800 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. కుడి, ఎడమగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. కుడిగట్టు జల విద్యుత్ కేంద్రం ద్వారా 9127 క్యూసెక్కులు, ఎడమగట్టు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా మరో 96,600 క్యూసెక్కుల వరద సాగర్ వైపు పరుగులు తీస్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు. ప్రస్తుతం నీటి నిల్వ 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీటి నిల్వ ఉందని అధికారులు వివరించారు.



# తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు కీలకమైన నిర్ణయం

వినియోగ దారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు. కొంటున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. విమానాశ్రయం, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు విస్తృతం చేశారు. అనుమానం ఉన్న వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులందరితోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం చూస్తోంది.

# ఉద్యోగ సంఘాల జెఎసితో సీఎం భేటీ




**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. జెఏసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

# వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు.

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి

తక్షణ అనుమతుల జారీలో తెలంగాణ అగ్రగామిగా ఉందని ఈ సందర్భంగా జర్మనీ బృందానికి శ్రీధర్ బాబు తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక పరిశోధనలను ప్రోత్సహించే విధంగా ప్రపంచ స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించామన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణ ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. హైదరాబాద్‌లో జరిగే బయో ఆసియా-2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు.. ప్రతినిధుల బృందాన్ని కోరారు. రైన్‌ల్యాండ్, తెలంగాణ రాష్ట్రాలు ఇకపై పరస్పర సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్‌ల్యాండ్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని మంత్రి డానియెల్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది.

# బ్యాంక్ ఆఫ్ బరోడా కోటి విరాళం

**హైదరాబాద్,అక్టోబర్24(అక్షరం న్యూస్):**
ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి ని కలిసిన బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్‌లు ఇందుకు సంబంధించిన చెక్ ను అందజేసారు. దీనికి స్పందిస్తూ..వారికి సిఎం రేవంత్ అభినందనలు తెలిపారు.

# ప్రమాదాలకు నిలయంగా తల్లాడ బస్టాండు ప్రాంతం..

### స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డు లేక నిత్యం జరుగుతున్న ప్రమాదాలు.. పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు..





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 23 (అక్షరంన్యూస్)**
ప్రమాదాలకు నిలయంగా తల్లాడ బస్టాండ్ ప్రాంతం మారింది. బస్టాండ్ ప్రాంతంలోని ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనాలు అతివేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండు ప్రాంగణంలో నుండి బస్సులతోపాటు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వస్తుండటంతో ప్రధాన రహదారి మీద కూడా అతివేగంగా వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా బస్టాండ్ లోపలికి వెళ్ళేటప్పుడు సూచిక బోర్డు కూడా లేవు. ఈ నేపథ్యంలో గతంలో ఆ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం ఆదివారం రోజున ద్విచక్ర వాహనాన్ని అకస్మాత్తుగా బస్సు ఎదురుగా ఢీకొట్టడంతో అతనికి తృటిలో ప్రాణాప్రాయం తప్పింది. ఇలా అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు సూచిక బోర్డులు పెట్టకుండా వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలంటే ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి తాళం

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 24(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని దుబ్బగూడెం గ్రామంలో నిత్యం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి తాళం వేసి ఉంటుంది గ్రామంలో బాలింతాలు చిన్న పిల్లలు తల్లులు గర్భవతులు ఉంటే వేరే ప్రాంతానికి వెళ్లి చూపించుకోవాల్సివస్తోంది ఈ ఆరోగ్య ఉప కేంద్రానికి కోమట్లగూడెం నుండి ఏఎన్ఎంలనుఅపాయింట్ అయినప్పటికీ ఏరోజు కుడాఅ(ప్రాథమిక ఉప కేంద్రాన్ని తెరిసిన పాపానపోతేదని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు మండల కేంద్రము సమీపంలో ఉన్న ప్పటికి ఈ(ప్రాథమిక ఆరోగ్య పట్ల ఉన్నత వైద్యాధికారి నిర్లక్ష్యం వహించడం సరికాదాని వెంటనే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని తేరవాలని దానికి కావాల్సిన సదుపాయాలని సమకుర్చాలని స్థానిక (పజలు కోరుతున్నారు

## గుడిపల్లి భాస్కర రావు దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన.. తెలంగాణ రజక సేవా సంఘం



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 23 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన రజక సంఘం సీనియర్ నాయకులు గుడిపల్లి భాస్కర రావు దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన తెలంగాణ రజక సేవా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తమ్మారపు బ్రహ్మయ్య నిమ్మటూరు రామకృష్ణ మాట్లాడుతూ భాస్కర్ రావు రజకుల సమస్యలపై పోరాడి వారిలో ఒకరని కొని ఆడారు ఆనాటి ఎర్రజెండా పార్టీలో ఉండి పేద ప్రజల కోసం పోరాడారని ఇళ్ల స్థలాలు సాధించారన్నారు .నాటి నుంచి నేటి వరకు రజకుల అభివృద్ధి కొరకు కృషి చేశారని అన్నారు అనంతరం ఆయన మృతికి నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోభాస్కర్ రావు కుమారుడు కృష్ణారావు నారాయణ వెంకటేశ్వర్లు కృష్ణ, శ్రీను, రాంబాబు, వెంకన్న, వీరయ్య, రాయల చంటి, పైల పుల్లయ్య, గుడిపల్లి కొండ,వీరబాబు, నిమ్మటూరి నారాయణ, వీరయ్య, తాలూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు..

## సుంకర నర్సయ్యకి ఘన నివాళి అర్పించిన సిపిఎం పార్టీ జిల్లా నాయకులు..



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 23 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం నరసరావుపేట గ్రామానికి చెందిన పార్టీ సానుభూతిపరుడు సుంకర నర్సయ్య సంస్కరణ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం మాచర్ల భారతి మాదినేని రమేష్ తాత భాస్కరరావు బొంతు రాంబాబు నివాళులర్పించారు. వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా సిపిఎం పార్టీ అండగా నిలబడుతుందని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినారు రామలింగేశ్వర రావు, నాయకులు నల్లమోతు మోహన్ రావు, శీలం సత్యనారాయణ రెడ్డి, సేలం పకీరమ్మ, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్,పులి కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు .

## ఉచితకంటివైద్యశిబిరం

### విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 24/అక్షరంన్యూస్:**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని పెన్షనర్ల భవనంలో వచ్చే నెల5న పెన్షన ర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అ ధ్యక్షుడు ఆకుల కిష్టయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు కుటుంబసభ్యులుఆరోగ్యశ్రీకార్డుదారులు వచ్చేనెల5వ తేదీనస్థానికతహసిల్దార్ కా ర్యాలయ ఆవరణలోని పెన్షనర్ల భవన్ లో ఉదయం10గంటలనుండి మధ్యాహ్నం1 గంటవరకు ఉచితకంటి వైద్యపరీక్షలు నిర్వ హిస్తారని వైద్య శిబిరంలో పాల్గొనేవారు త మ తమ హెల్త్ కార్డులు తీసుకురావాలని తెలిపారు ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యో గులసంఘం ప్రధానకార్యదర్శి డి కృష్ణమూ ర్తి కోశాధికారి నర్సింగ్ రావు ఉన్నారు

## 26వ తేదీన జరుగు తల్లాడ మండల మహాసభను జయప్రదం చేయండి...

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 23 (అక్షరంన్యూస్)**
సిపిఎం తల్లాడ మండల కమిటీ సమావేశం స్థానిక దొడ్డ కృష్ణయ్య భవన్లో నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాచర్ల భారతి, మాదినేని రమేష్ మాట్లాడుతూ తల్లాడ మండలం లో అన్నారుగూడెం గ్రామంలో జరుగు సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తానన్న ఆరు పథకాలను వెంటనే అమలు చేయాలని మరియు రైతులకు నిరుద్యోగులకు అమలు చేస్తానన్న పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .లేని పక్షంలో ప్రజల పక్షాన ప్రజలతో మమేకమై సిపిఎం పార్టీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తాత భాస్కరరావు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ ఎస్కే మస్తాన్ చల్లా నాగేశ్వరరావు ముచ్చింతల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి కి సన్మానం




వరంగల్ జిల్లా అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)
ఇటీవల నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి గారిని ప్రభుత్వ పాలనా మరియు మానవ వనరుల నిర్వహణ విభాగధిపతి ప్రొఫెసర్ పెద్దమళ్ళ శ్రీనివాసరావు అద్వర్యంలో మర్యాదపూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డా. ఆకుతోట శ్రీనివాసులు, డా.చీకటి శ్రీను విభాగం పరిశోధకులు పాల్గొన్నారు.

## వీఆర్వోలను తిరిగి విధుల్లోకి తీసుకున్నందుకు కసరత్తు..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)**
హైదరాబాద్: వీఆర్వో వ్యవస్థ పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది,మళ్లీ వారిని తిగిరి విధుల్లోకి తీసుకు నేందుకు కసరత్తు ప్రారంభించింది.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డీ, మీడియా ప్రతినిధులతో వీఆర్వోల అంశంపై మాట్లాడారు. గత ప్రభు త్వం వీఆర్వో వ్యవస్థను ధ్వంసం చేసిందని,అందుకే వీఆర్వో వ్యవస్థనుమళ్లీ ఏర్పాటు చేయబోతున్నా మని,వెల్లడించారు.మళ్లీ వారిని విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారులు నియమిస్తామని, తెలిపారు.ధరణి పోర్టల్ పేరును కూడా మార్చుతు న్నారని కీలక ప్రకటన చేశారు.ధరణి పేరుతో ఇష్టాను సారం దోచుకున్నవారిని తప్పకుండా జైలుకు పంపుతామని కీలక వ్యాఖ్యలు చేశారు.

## కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన..మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి దయాకర్ రెడ్డి

**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినమును పురస్కరించుకుని 28,29,30 తేదీలలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి దయాకర్ రెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.



## ఉభయ జిల్లాలకి చెందిన పలు రైల్వే సమస్యలపై అధికారులతో చర్చించారు..





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)**
సికింద్రాబాద్లోని రైలు నిలయం లో జరిగిన సౌత్ సెంట్రల్ రైల్వే రైల్వే అధికారులు, పార్లమెంట్ సభ్యులతో జరిగిన సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి పాల్గొన్నారు. రఘురాం రెడ్డి తమ పార్లమెంట్ పరిధిలోని ఉభయ జిల్లాలకి చెందిన పలు రైల్వే సమస్యలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రతిపాదించిన డోర్నకల్ టు మిర్యాలగూడ రైల్వే లైన్ మరియు డోర్నకల్ టు గద్వాల రైల్వే లైన్ ఖమ్మం జిల్లా ప్రజలకి మరి ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతులకు అన్యాయం జరుగుతుంది అని వాదించారు. ఈ ప్రాంత రైతులు ఇప్పటికే ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారులు 365%ఋ% 365 బి మరియు నాగపూర్ అమరావతి గ్రీన్ఫీల్డ్ హైవే సీతారామ లెఫ్ట్ కెనాల్ భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ లాంటి ప్రాజెక్టులకు తమ భూమిని దారా దత్తం చేశారు . డోర్నకల్ టు విజయవాడ 3వ రైల్వే లైన్ కూడా ప్రారంభమైంది .
దీనికి తోడుగా డోర్నకల్ టు మిర్యాలగూడ వయా పాపటపల్లి రైల్వే లైన్ అవసరం ఇంతవరకు ఉపయోగపడుతుంది అని సమీక్షించాల్సిందిగా కోరారు, ఈ రైల్వే లైన్ వల్ల పేద మధ్యతరగతి సన్నకారు రైతులు తమ భూమిని కోల్పోవడం తప్ప గొప్పగా ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ అవసరం ఉన్న డోర్నకల్ ,మన్నెగూడెం, అబ్బాయి పాలెం,మరిపెడ మోతే ద్వారా విష్ణుపురం అనగా మిర్యాలగూడెం వరకు రైల్వే లైన్ వేయాలని రఘురామిరెడ్డి గట్టిగా ప్రతిపాదించారు.
ఈ ప్రతిపాదనకి వరంగల్ మరియు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కూడా మద్దతు తెలిపారు. రఘురాం రెడ్డి తమ ఈ ప్రతిపాదనను సంబంధిత అధికారులతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి కూడా తెలియజేసి ఖమ్మం జిల్లా ప్రత్యేకంగా పాలేరు రైతులని కాపాడాల్సిందిగా కోరారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైను అవసరమైన డోర్నకల్, మరిపెడ,మోతే నుండి విష్ణుపురం వరకు నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కొత్త ప్రతిపాదిత రైల్వే లైన్ వరంగల్ మరియు సూర్యాపేట నల్గొండ జిల్లా వాసులకి ఎంతో ఉపయోగపడుతూ ప్రభుత్వానికి అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ల్యాండ్ ఎక్విజేషన్ ఖర్చు కూడా తగ్గుతుంది అని తెలియజేశారు.

## మారథాన్ రన్ లో పతకం సాధించిన కానిస్టేబుల్ ను అభినందించిన పోలీస్ కమిషనర్..




**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)**
అక్టోబర్ 20 న ఢిల్లీ లో జరిగిన వేదాంత హాఫ్ మారథాన్ రన్ లో పతకం సాధించిన కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.మొత్తం 36000 మంది పాల్గొన్న హాఫ్ మారథాన్ రన్ లో కానిస్టేబుల్ పిల్లి రాజు 01:53 నిముషాలలో పూర్తి చేసి మెడల్ సాధించారు. అంతేకాకుండా ఆగష్టు 28న %చీవీణజ% మారాథోన్ హైదరాబాద్ రన్ 42 కిలోమీటర్ల పరుగులో కూడా 04:42 నిముషాలు పూర్తి చేసి మెడల్ సాధించారు. క్రీడల పట్ల వున్న మక్కువతొ దేశంలో ఎక్కడ మారథాన్ రన్ జరిగిన పాల్గొని విజయం సాధించి జిల్లా కు మంచి పేరు తీసుకోని రావాలని పోలీస్ కమిషనర్ అభినందిచారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణ మూర్తి, ఆర్ ఐ కామరాజు పాలొగొన్నారు.

## తెలంగాణలో బీసీ కులగణన చారిత్రాత్మకం

### కులగణన తో బీసీ లకు సామాజిక న్యాయం ఏ ఎం సీ డైరెక్టర్ అల్లే రాజం కు సన్మానం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/అక్టోబర్ 24(అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడం చారిత్రాత్మకం అనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు,గురువారం రోజున గంభీరవు పేట్ మండలం రాజుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో గంభీర్ రావు పేట్ ఏ ఎం సీ డైరెక్టర్ అల్లే రాజం ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు హాజరైనారు,అల్లే రాజం ను పూల దండలు,శాలువాలతో సన్మానించి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రం లో సమగ్ర కులగణన తో బీసీ లకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల లో సామాజిక న్యాయం దక్కాబోతున్నదన్నారు,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగ లేకున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెజారిటీ రైతుల రుణ మాఫీ చేసిందని మిగతా రైతులకు కూడా రుణమాఫీ కి ఏర్పాట్లు చేయడం గొప్ప విషయమన్నారు,ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డ్స్ మంజూరి ప్రక్రియ కూడా వారం రోజులలో ప్రారంభ%శ్% కాబోతున్నాయన్నారు,సన్మాన గ్రహీత అల్లే రాజం కష్టానికి ఫలితం గా పదవి దక్కిందన్నారు,రైతులకు,గ్రామస్థులకు అందుబాటులో ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని పర్శ హన్మాండ్లు కోరారు,ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రం,నారాయణ,లక్ష్మన్,రాజయ్య,హన్మాండ్లు,బాల్ రాజు,సత్యం,స్వామి, బాల మల్లు,రమేష్,లింగం,కనకయ్య, భరత్,నవీన్,మధు,దేవయ్య,భూపతి తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రికి తీరం దాటనున్న దానా తుఫాన్

## ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం
## తీరం వెంబడి బలమైన గాలులు

విశాఖపట్నం,అక్టోబర్24: బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాన్.. ఎలాంటి బీభత్సం సృష్టిస్తుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. దానా తుఫాన్ తీవ్ర తుఫాన్‌గా మారిందని వాతావరణశ్శాఖ అధికారులు అన్నారు. అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం మధ్య.. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరం వద్ద దాటుతుందని తెలిపారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని వెల్లడించారు. కళింగపట్నం,భీమునిపట్నం, విశాఖపట్నం , గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపారు. అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. గురువారం ఒడిశాలో తుఫాన్ తీరం దాటనుంది. తుఫాన్ ప్రభావం జిల్లాపై ఎక్కువగా చూపనుందని.. ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. గురువారం బలమైన ఈదురుగాలులు.. గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వెల్లడించింది. దీంతో జిల్లా అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ (08942-240557) ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు. తుఫాన్ తీరం దాటాక.. భారీవర్షాలు రెండు రోజుల పాటు కురుస్తాయని.. పైగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాలపై ఎక్కువగా ప్రభావం ఉంటుందని నివేదికలో వెల్లడైంది. దీంతో ఆయా మండలాల్లో అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్‌రూమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గం గురించి ప్రత్యేక బులిటెన్ విడుదల చేయనున్నారు. తీరప్రాంత మండలాల్లో తుపాను ప్రభావాన్ని.. నష్టాన్ని గుర్తించేందుకు.. ఇరవై డ్రోన్లను సిద్ధం చేశారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు గూగుల్ షీట్స్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే నాగావళి, వంశధార, బహుదా నదులు.. సాగునీటి చెరువులు... సముద్ర తీరప్రాంతాల వద్ద ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. తుఫాన్ రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. ప్రజలకు ఏవిధమైన నష్టం కలగకుండా.. సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రణస్థలం మండలం కొవ్వాడ నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు సముద్రతీరం వరకు బుధవారం సాయంత్రం నుంచీ ఈదురుగాలులు వీస్తున్నాయి. అలలు ఎగసి పడుతున్నాయి. తుఫాన్ నేపథ్యంలో ప్రధానంగా ఉద్దానం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తితలీ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తాజాగా దానా తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో హిరమండలం, జలుమూరు తదితర మండలాల్లో వరి పంట కోత దశకు చేరుకుంది. ఈ సమయంలో తుఫాన్ వస్తే.. తమకు పంట నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.25వేలకు పైగా ఖర్చు చేశామని.. పంట చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ ముప్పు వెంటాడుతోందని ఆవేదన చెందుతున్నారు.

# తెలంగాణలో రెడ్ బుక్ ఓపెన్ చేస్తాం : పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 24 : బీర్ఎస్ హయంలో అధికార దుర్వినియోగం చేసిన వారిపై త్వరలోనే రెడ్ బుక్ ఓపెన్ చేసి వారిపై చర్యలు తీసుకుంటామని పీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ అన్నారు.

అక్టోబర్ 24న గాంధీభవన్లో ఆయన మాట్లాడారు.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రైతులను నిలువున మోసం చేశారని కేవలం ఎలక్షన్లు వచ్చినప్పుడే శాంపిల్గా దళితబంధు, రైతుబంధు ఇచ్చి ఓట్లు దండుకున్నారు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. 'కేంద్రం నల్ల చట్టాలను తెచ్చి వ్యతిరేకించిన రైతులను ఇష్టం వచ్చినట్లు కోట్టారు. అప్పుడు బీఆర్ఎస్ పోరు బాట ఎందుకు చేయలేదు. ఎందుకు బీజేపీని ప్రశ్నించలేదు. కేటీఆర్ కు సీఎం కుర్చి గురించి మాట్లాడేందుకు అర్హత లేదు.

డీపీఆర్ కి ఇచ్చిన రూ. 140 కోట్లు తప్ప ఒక్క రూపాయి కూడా మూసీకి ఖర్చు పెట్టలేదు. ప్రతిపక్షాలు వాస్తవాలకు దగ్గరగా మాట్లాడాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా పది నెలల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. మా సోషల్ మీడియా ప్రజాస్వామ్య యుతంగా నడుస్తుంది. బీజేపీ, బీఆర్ఎస్ సోషల్ మీడియా అంతా అప్రజాస్వామ్యంగా నడుస్తుంది. కేటీఆర్ బయటి దేశాల నుంచి సోషల్మీడియాకు కోట్లను ఖర్చు పెట్టి నడిపిస్తుండు. మూసీ, హైడ్రాపై ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారు. డబ్బుల కోసమే ప్రాజెక్టులు కట్టి డబ్బులు దండుకున్నవారే మూసీపై ప్రజలను మభ్యపెడుతున్నారు. కేటీఆర్ విష ప్రచారాన్ని ప్రజలు నమ్మరు. పదేండ్ల బీఆ ర్ఎస్ పాలనలో 8 లక్షల కోట్ల అప్పులు చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజాపాలన కొ నసాగిస్తున్నం. హైదరాబాద్



బాగును కోరుకునే వారు మూసీ ప్రక్షాళనకు అడ్డుకోరు. ప్రజలు కూడా వాస్తవాలను గ్రహించాలి. మూసీ ప్రక్షా ళనకు సహకరించాలి' అని పీసీసీ చీఫ్ అన్నారు.

# సూర్యాపేట అభివృద్ధి కార్యక్రమాలపై గవర్నర్ సమీక్ష

### ఒక్క రోజు పర్యటనకు సూర్యాపేట వచ్చిన జిష్ణుదేవ్ వర్మ
### ఘన స్వాగతం పలికిన మంత్రి ఉత్తమ్
### కవులు, కళాకారులతో సమావేశం

సూర్యాపేట : సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న అభివృద్ధిపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమీక్షించారు. గురువారంజిల్లాలో ఒక్క రోజు పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూర్యాపేట కలెక్టరేట్ వద్దకు ఉదయం పదిన్నర గంటలకు చేరుకున్నారు. తొలుత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు వివరించారు. అనంతరం జిల్లాలోని వివిధ రంగాల్లోని రచయితలు, కవులు, కళాకారులు, అవార్డు గ్రహీతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కవులు, కళాకారులు, అవార్డు గ్రహీతలు మాట్లాడారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

సూర్యాపేట చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు మంత్రి ఉత్తమ్? కుమార్?, అధికారులు ఘన స్వాగతం పలికారు. గవర్నర్ కారుదిగిన వెంటనే రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అలాగే జిల్లా కలెక్టర్ తేజాస్ నందలాల్ పవార్ తో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు పుష్ప గుచ్చాలు అందజేశారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తిలకించారు. అలాగే అంగన్‌వాడీలు, మహిళ సంఘాలు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాల శిబిరాన్ని ఆయన సందర్శించారు.




జిల్లా అభివృద్ధిపై సమీక్ష

సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ తేజాస్ నందలాల్ పవార్ , అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి గురించి తొలుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. అనంతరం కలెక్టర్ తేజాస్ చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి నివేదిక ఇచ్చారు.


# చెట్ల రక్షణపై హైడ్రా ఫోకస్

**శాస్త్రీయ విధానాలు అమలు**
**హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యకు చెక్**
**రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించే ప్లాన్**
**కొమ్మల కటింగ్‌తో బ్యాలెన్సింగ్ కోల్పోకుండా చర్యలు**
**జీహెచ్ ఎంసీ, అటవీశాఖ అధికారులతో హైడ్రా చీఫ్ భేటీ**
**వర్షాలు, గాలి వానకు చెట్లు పడిపోకుండా ముందస్తు జాగ్రత్తలు**
**ట్రాన్స్ లొకేషన్ చేసి కాపాడేందుకు యత్నాలు**
**ఆయా విభాగాల అధికారులు, సిబ్బందికి కచ్చితమైన ఆదేశాలు**

హైదరాబాద్: హైదరాబాద్ సిటీ సమస్యలపై ఫోకస్ పెట్టిన హైడ్రా.. తను ప్రాధాన్యాంశాల లిస్టును రెడీ చేసుకుంది. మొదటగా ట్రాఫిక్, డ్రైనేజీ వ్యవస్థపై ఫోకస్ చేసింది. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతోంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు ఇతర విభాగాలను సమన్వయం చేసుకుని అడుగులు వేస్తున్నారు. ట్రాఫిక్ జామ్?కు గల కారణాలను తెలుసుకుని జీహెచ్ఎంసీతో కలిసి సెట్ చేసే పనిలోపడ్డారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్ల తొలగింపు..

ఇక.. తాజాగా హైదరాబాద్‌లోని చెట్ల పరిరక్షణతోపాటు ప్రధాన రహదారులు, కాలనీల్లో ప్రమాదకరంగా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని హైడ్రా కమిషనర్ రంగానాథ్ నిర్ణయించారు. దీనికి జీహెచ్ఎంసీ, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైడ్రా కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షించ నిర్వహించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, అటవీశాఖ అధికారులతో జోన్ల వారీగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో చెట్ల పరిస్థితిపై సర్వే చేయాలని సూచించారు. ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని, ట్రీ ట్రాన్స్ ప్లాంటేషన్‌కు అధిక




ప్రాధాన్యం ఇవ్వాలని రంగనాథ్ అధికారులను ఆదేశించారు. అలాగే వాల్టా చట్టం అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

శాస్త్రీయ విధానంలో చెట్ల పరిరక్షణ

ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ఇంకా ఇబ్బందిగా ఉంటే ఆ చెట్లను ట్రాన్స్ లొకేట్ చేయాలని హైడ్రా చీఫ్ భావిస్తున్నారు. విద్యుత్ తీగలు తగులుతున్నాయని, అశాస్త్రీయంగా చెట్ల కొమ్మలను నరకడం చేయవద్దని అధికారులకు రంగనాథ్ ఆదేశించారు. వాహనాలకు కొమ్మలు తగులుతున్నాయని చెట్లకు ఒకవైపే నరకడం వల్ల చెట్టు బ్యాలెన్స్ కోల్పోయి చిన్నగాలి వానకే కూలిపోతున్నాయన్నారు. ఈ విషయంలో శాస్త్రీయ విధానాలను అనుసరించి చెట్ల పరిరక్షణ కోసం పాటుపడాలని రంగనాథ్ అధికారులకు సూచించారు.

## కలెక్టరేట్‌లో ఏసీబీ రైడ్స్..

### లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ఈఈ

జయశంకర్ భూపాలపల్లి: రాష్ట్రంలో యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగానే గురువారం (అక్టోబర్ 24) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్?లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిందిలంచం తీసుకుంటూ పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్ లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు. కాగా, రోడ్డు పనుల బిల్లు మంజూరు కోసం ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశాడు ఈఈ దిలీప్.

దీంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు అవినీతి అధికారి భరతం పట్టేందుకు ఏసీబీ పక్కా వ్యూహం రచించింది. ప్లాన్?లో భాగంగా ఇవాళ కాంట్రాక్టర్ అధికారికి లంచం ఇస్తుండగా సడన్ ఎంట్రీ ఇచ్చిన ఏసీబీ అధికారులు.. రూ.20వేల లంచం తీసుకుంటుండగా దిలీప్?ను రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అనంతరం పంచాయతీరాజ్ కార్యాలయంలో ఏసీబీ ముమ్మరంగా సోదాలు నిర్వహించింది.



## ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

హైదరాబాద్,అక్టోబర్24: లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయ మయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ వ్యానిటీ వ్యాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను. అయినా సొంతంగా పని చేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రానీయకుండా ఇబ్బంది పెట్టాడని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు.

## పార్లమెంటరీ కమిటీ ముందు సెబీ చీఫ్ గైర్హాజరు

### సమావేశాన్ని వాయిదే వేసిన కమిటీ

న్యూఢిల్లీ,అక్టోబర్24: పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబీ చీఫ్ మాధబి పురీ బచ్ గైర్హాజరయ్యారు. దేశంలోని నియంత్రణ సంస్థల పనితీరును సమీక్షించేందుకు సెబీ చీఫ్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో గురువారం ఆమె కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే కొన్ని ముఖ్యమైన కారణాలరీత్యా తాను హాజరుకాలేనని కమిటీకి తెలియజేశారు. దీంతో రివ్యూ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సెబీ చీఫ్ గైర్హాజరుపై ప్యానెల్‌కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ స్పందించారు. మొదటి కమిటీ సమావేశంలో రెగ్యులేటరీ పనితీరుపై సమీక్షించాలని భావించాం. మీటింగ్ కోసం సంబంధిత వ్యక్తులకు నోటీసులు పంపాం. వారు సమావేశం నుంచి మినహాయింపు కోరారు. కానీ మేం దాన్ని తిరస్కరించాం. ఆ తర్వాత తాను, తన బృందంతో కలిసి మీటింగ్‌కు హాజరవుతామని తెలిపారు. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల వల్ల ఆమె ఢిల్లీకి వచ్చే పరిస్థితి లేదని ఉదయం 9:30గంటలకు మాకు సమాచారం అందింది. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని సమావేశాన్ని వాయిదా వేశాం'అని తెలిపారు. బచ్‌కు పీఏసీ కమిటీ సమన్లు పంపడం ఇది రెండో సారి.

## కాశ్మీర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

### కాల్పుల్లో ఒకరికి తీవ్ర గాయాలు

శ్రీనగర్,అక్టోబర్24 జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. పుల్వామాలోని స్థానికులపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. గురువారం ఉదయం జిల్లాలోని త్రాల్ ప్రాంతంలో జరిపిన కాల్పుల్లో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బటాగుండ్ గ్రామంలో టెర్రరిస్టులు కాల్పులు జరపడంతో బిజ్నోర్‌కు చెందిన శుభమ్ కుమార్ చేతికి బుల్లెట్ గాయమైందని అధికారులు వెల్లడించారు. ఉగ్రవాదుల కోసం ఆర్మీ అధికారులు గాలిస్తున్నారు. ఆదివారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు, ఒక వైద్యుడు మరణించిన ఘటన తీవ్రకలకలం రేపింది. నాలుగురోజుల్లోనే మరోసారి దాడికి పాల్పడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వారంరోజుల్లో ఉగ్రవాదులు మూడుసార్లు కాల్పులకు పాల్పడటం కలకలం రేపింది.

## తుఫాన్ ప్రభావంతో పలు రైళ్లు రద్దు

శ్రీకాకుళం,అక్టోబర్24: తుఫాను కారణంగా ఈ నెల 24, 25 తేదీల్లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో అనేక రైళ్లు రద్దు చేసినట్లు రైల్వేశాఖ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు. 24న కటక్-పారాదీప్ స్పెషల్, భువనేశ్వర్-ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-ఆనంద్‌విహార్ ఎక్స్‌ప్రెస్, పూరీ-షాలీమార్, న్యూఢిల్లీ-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు కానున్నాయి. 25న పారాదీప్-పూరీ ఎక్స్‌ప్రెస్, చెన్నై-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, షాలీమార్-పూరీ, భద్రక్-ఖరగ్‌పూర్ స్పెషల్ రైళ్లను రద్దు చేసినట్టు ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. దానా తుఫాన్ ప్రభావంతో ఈ నెల 24, 25, 26 తేదీల్లో అటు భువనేశ్వర్, ఇటు విజయవాడ వైపు వెళ్లే 51 రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు ఎటువంటి సమాచారం కావాలన్నా హెల్ప్‌లైన్ డెస్క్ సిబ్బందిని లేదా.. టోల్‌ఫ్రీ 08942- 286 213, 85912 85913 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

-

## తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్

### మలేషియా పర్యటనలో మంత్రి తుమ్మల

హైదరాబాద్,అక్టోబర్24: భవిష్యత్తులో తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మలేసియా పర్యటనలో ఉన్న మంత్రి.. రెండో రోజు పలు సంస్థలను సందర్శించారు. ప్రపంచంలో అతి పెద్ద వ్యాపార ఆధారిత క్రూడ్ ఫామాయిల్ ఉత్పత్తిదారుల్లో ఒకటైన ఎఫ్‌జీవీ కంపెనీ సీడ్ గా÷-దం÷న్‌ను సందర్శించారు. నర్సరీలను, అధునాతన సాంకేతిక పద్ధతులతో ఉన్న విత్తన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆ కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సొంతంగా సీడ్ గా÷-దం÷న్ ఏర్పాటుకు ఎఫ్‌జీవీ కంపెనీ సహకరించాలని కోరారు. అందుకు రాష్ట్ర భాగస్వామ్యంతో పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఎఫ్‌జీవీ కంపెనీ ర్గి÷నైరీ కర్మాగారాన్ని సందర్శించి అక్కడ తయారు చేసే వివిధ ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. కంపెనీ తీసుకునే జాగ్రత్తలు, వివిధ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ గురించి మంత్రి తుమ్మలతోపాటు అధ్యయన బృందానికి ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు.

## తమిళనాట దీపావళికి సొంతూళ్లకు జనం

**పది లక్షల మంది తరలి వెళతారని అంచనా**

**రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం**

చెన్నై,అక్టోబర్24: దీపావళి పండుగ సందర్భంగా చెన్నై నగరం నుంచి సుమారు 10 లక్షల మంది సొంతూళ్లకు వెళ్లే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో వారికి రవాణా సదుపాయాలు కల్పించేందుకు నానా పాట్లు పడుతున్నారు. రద్దీకి అనుగుణంగా 11,000 ప్రభుత్వ బస్సులు, 10కి పైగా ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశారు. ఈ నెల 31 దీపావళి నేపథ్యంలో చెన్నై, కోవై సహా పలు నగరాల్లో నివసిస్తున్నవారు పండుగ జరుపుకొనేందుకు తమ స్వగ్రామాలకు వెళ్లనున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు, ప్రత్యేక రైళ్లు నడుపనున్నారు. నగరం నుంచి ప్రతిరోజూ నడిపే 2,092 బస్సులతో పాటు అదనంగా 4,900 ప్రత్యేక బస్సులు కలిపి, మూడు రోజుల్లో మొత్తం 11,176 బస్ సర్వీసులు నడపనున్నారు. ప్రయాణికుల సంఖ్య పెరిగితే ప్రైవేటు బస్సులను కూడా అద్దెకు తీసుకొని నడుపుతామని రాష్ట్ర రవాణా శాఖ ప్రకటించింది. దక్షిణ రైల్వే ఆధ్వర్యంలో మదురై, నాగర్‌కోయిల్, కన్నియాకుమారి, సెంగోట్టై, కోవై తదితర మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రతిరోజు నడిపే 2,500 బస్సులతో పాటు అదనంగా 1,000 బస్సులు నడుపుతామని ఆమ్నీ బస్సుల యజమానుల సంఘం తెలిపింది. ఇవికాక, కార్లు, సొంత వాహనాల్లో వెళ్లేందుకు ప్రజలు సమాయత్త మవుతున్నారు. రాజధాని నగరం నుంచే సుమారు 10 లక్షల మంది సొంతూళ్లకు వెళ్లనున్నారని రవాణా శాఖ అంచనా వేస్తోంది. ఈ విషయమై రవాణాశాఖ అధికారులు మాట్లాడుతూ... దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపనున్నామన్నారు. ప్రయాణికుల రద్దీని నియంత్రించేలా కోయంబేడు, కిలాంబాక్కం, మాధవరం బస్ టెర్మినళ్ల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించేందుకు 1.08 లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్నారన్నారు. గత ఏడాది దీపావళి సందర్భంగా చెన్నై నుంచి ప్రభుత్వ బస్సుల్లో సుమారు 5 లక్షల మంది ప్రయాణం చేయగా, ఈ ఏడాది 5.82 లక్షల మంది వెళ్లే అవకాశముందని భావిస్తున్నామన్నారు. దక్షిణ రైల్వే అధికారులు మాట్లాడుతూ... నగరం నుంచి యథావిధిగా వెళ్లే రైళ్లతో పాటు 40 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామన్నారు. రాజధాని నగరం నుంచి రైళ్ల ద్వారా 3 లక్షల మంది ప్రయాణించే అవకాశముందన్నారు. నగరం నుంచి సొంతూళ్లకు వెళ్లే వారు అధికంగా 28, 29 తేదీల్లో ప్రయాణించ నున్నారు. అందరూ ఒకే సమయంలో వెళ్లకుండా, ఉదయం నుంచి ప్రయాణం చేస్తే రద్దీ తగ్గడంతో పాటు శ్రమ పడాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా ఆమ్నీ బస్సు ఛార్జీలు మూడు రెట్లు పెరగడంతో ప్రయాణికులు దిగ్భ్రాంతి చెందుతున్నారు. ఛార్జీలు పెంచే ఆమ్నీ బస్సులను స్వాధీనం చేసుకోవడంతో పాటు వాటి పర్మిట్లు రద్దు చేస్తామని రవాణా శాఖ అధికారులు హెచ్చరిస్తున్నా, ఆమ్నీ బస్సుల యజమానులు వాటిని లక్ష్యపెట్టకుండా ఛార్జీలు భారీగా పెంచుకుంటూ పోతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

## మల్యాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 24 అక్షరం న్యూస్ :** మండలంలోని మల్యాల గ్రామంలో పశువులలో వచ్చే గాలిగుంటు వ్యాధి నివారణకు గురువారం టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్ మాట్లా డుతూ పశువుల నోరు, కాలిగిట్టల మధ్య పుండ్లు రావడం జ్వరం ఉండడం గాలికుంటు వ్యాధి లక్షణాలన్నారు. ఈ వ్యాధి సోకిన పాడి పశువులలో పాలు ఉత్పత్తి తగ్గుతుం దని చెప్పారు. అందుకే వ్యాధి వచ్చిన తర్వాత వైద్యం చేయించు కోవడం కంటే ముందుగానే నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్,జీవో అబ్దుల్ పాషా, గోపాల మిత్రులు పంజాల సురేష్,వంశీ, సారయ్య రవి పాల్గొన్నారు

## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన గోపాలమిత్ర యూనియన్ నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 24 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన అంతటి అన్నయ్య గౌడ్ ని గురువారం గోపాలమిత్ర యూనియన్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. అంతటి అన్నయ్య గౌడ్ ని పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడేత్తుల సదయ్య, జిల్లా అధ్యక్షులు పెద్ది సమ్మయ్య, అధ్యక్షులు మల్లెత్తుల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు పంజాల సురేష్, సూపర్వైజర్ జానీ, సంజీవ్, శ్రీకాంత్, పాల్గొన్నారు

## ఎన్టిపిసి వైకుంటపురంలోని వెంకటేశ్వర ఆలయంలో కొనసాగుతున్న సుందరకాండ



**జ్యోతి నగర్ అక్టోబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జయ శ్రీమన్నారాయణ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళా శాసనాలతో శ్రీమాన్ ఉ!! వే!! తూపురాణి రమణీ రంగా చార్యుల ఆధ్వర్యం లో మన జ్యోతినగర్ ఎన్ .టీ.పి.సి. వైకుంఠపురం లోని శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర వారి ఆలయం లో శ్రీమత్ సుందరకాండ పారాయణ సహిత ప్రవచనం లో భాగంగా 7వ రోజు ఉదయం అగ్ని ప్రతిష్ఠ,లఘు పూర్ణాహుతి జరిగింది.అలాగే 26వ తారీఖు శనివారం నాడు మహా పూర్ణాహుతి,శాంతి కళ్యాణం జరుగును,27 వ తారీఖు ఆదివారం నాడు శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి మహా సామ్రాజ్య పట్టాభిషేకం జరుగును అని పారాయణ దారులు శ్రీమాన్ ఉ!! వే!! తూపురాణి రమణీ రంగా చార్యులు ,ఆలయ అర్చకులు శ్రీమాన్ వానమామలై రామా చార్యులు,వికాస తరంగని,శ్రీ విష్ణు సహస్రనామ సమితి సభ్యులు తెలియ చేసారు. ఇట్టి మహోత్సవం లో పారాయణ దారులు శ్రీమాన్ తూపురని లక్ష్మణా చార్యులు ,ఆలయ అర్చకులు శ్రీమాన్ వానమామలై రామా చార్యులు,శ్రీమాన్ వంశీ కృష్ణమా చార్యులు, శ్రీమాన్ శ్యామ శ్రీకాంత చార్యులు, శ్రీమాన్ భరద్వాజ్ గార్లు, వికాస తరంగని,శ్రీ విష్ణు సహస్రనామ సమితి సభ్యులు మరియు భగవద్ బంధువులు పాల్గొని, స్వామి వారి తీర్థ, యజ్ఞ ప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులైనారు .

## డిసెంబర్ వరకు వేయ్యి ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**లాభసాటి పంట ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి**

**ఆయిల్ ఫామ్ సాగుకు డ్రిప్ సౌకర్యం కల్పన వేగవంతం చేయాలి**


**ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -24 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం నూతనంగా 324 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు ప్లాంటేషన్ చేయడం జరిగిందని, మరో 350 ఎకరాలలో ప్లాంటేషన్ చేయడానికి సన్నద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ నాటికి పెద్దపెల్లి జిల్లాలో కొత్తగా 1000 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు మొక్కల ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ సాధన దిశగా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుంచి మొక్కలకు, డ్రిప్ కోసం వెంటనే డీడీలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. డీడీలు సమర్పించిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ జగన్మోహన్ రెడ్డి, ఏడిఏ కాంతారావు, హార్టికల్చర్ అధికారులు జ్యోతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం కల్యాణ లక్ష్మి పథకం



## అనారోగ్య బాధితులకు అండగా సీఎంఆర్ఎఫ్ పథకం

### ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 24 అక్షరం న్యూస్**

పేద యువతుల వివాహాలకు కళ్యాణ్ లక్ష్మీ పథకం వరంగా మారిందని, అలాగే అనారోగ్యం పీడితులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు.పెద్దపల్లి పట్టణంలోని ఆర్కె గార్డెన్స్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం రోజున పెద్దపల్లి నియోజకవర్గనికి చెందిన వివిధ ప్రాంతాలకు చెందిన 301 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ 80,58,000 /- (ఎనభై లక్షల యాభై ఎనమిది వేల ) విలువగల చెక్కులు పంపిణి చేశారు.పెద్దపల్లి మండలం,పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ 115 మంది లబ్ధిదారులకు 1,15,13,340 /- ( ఒక కోటి పదిహేను లక్షల పదమూడు వేల ముడు వందల నలభై) రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నేను శాసనసభ్యుదిగా గెలిచినప్పటినుండి 1800 పైగా చెక్కులను ఇవ్వడం జరిగింది.ఈరోజు కొత్తగా పెద్దపల్లి మండలం,పట్టణంలో 115 మందికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది.దాదాపు ఈ 10 మాసలల్లో వివాహ అయిన 500 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందించడం జరిగింది..

అదేవిదంగా చెక్కులను నేను శాసనసభ్యుడిగా గెలిచిన నుండి ఈరోజు వరకు సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 1800 మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది.సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునే వారు పెద్దపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో లో అవినీతి జరిగిందనే ఉద్దేశంతో ఆన్లైన్ సిస్టంలో దరఖాస్తు చేయడం జరుగుతుంది.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ శ్రీ.మతి సోనియా గాంధీ గారు తుక్కుగూడ బహిరంగ సభలో 6 గ్యారంటీలను ప్రకటించడం జరిగింది.పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి మీరంతా ఆశీర్వాదించడం జరిగింది..ఆనాడు నేను కూడా నియోజకవర్గంలో సంవత్సర కాలం ముందునుండి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్జన్న అనే కార్యక్రమంతోని నియోజకవర్గంలో 80% గ్రామాలను తిరగడం జరిగింది. చాలా సమస్యలు ప్రజలందరూ నా దృష్టికి తీసుకురావడం జరిగింది.ప్రధానమైన సమస్య రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు లో వడ్లు కటింగ్ కావడం జరుగుతుందాని క్వింటలకు 15 కిలో కటింగ్ చేస్తున్నారు అని ప్రతి రైతు సోదరులు సోదరిమానులందరు నా దృష్టికి తీసుకురావడం జరిగింది.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వడ్ల కటింగ్ లేకుండా చేయడం జరిగింది.మీ విజ్జన్న ఎన్ని రోజులు,సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉంటే అన్ని రోజులు ఏ రైతుకు గాని గింజ కటింగ్ లేకుండా చూసే బాధ్యత నాది అని తెలిపారు...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు.గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే ?500 /-రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు,మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

# కుష్టువ్యాదిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు

### జిల్లా ఉపవైద్యఅధికారి డాక్టర్ వెంకట్ దాసు.

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24(అక్షరం న్యూస్ )**




కుష్టు వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చును.2030లోగా కుష్టు వ్యాధిని పూర్తిస్తాయిలో నియంత్రించాలి.జిల్లా ఉప వైద్యఆరోగ్యశాఖ అధికారి యం. వెంకటదాసు అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ హాల్ లో గురువారం లేప్రా ఇండియా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పర్యవేక్షకులు,నోడల్ పర్సన్స్ కు,డాటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా శిబిరంలో కుష్టు వ్యాధిగ్రస్తుల వివరాలు,చికిత్స,ఫాలోఅప్స్ ఏవిధంగా నికుష్ట్ ఆప్ లో ఏ విధంగా ఎంట్రీ చేయాలో తెలిపి,దాని గురించి శిక్షణలో వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం.వెంకట్ దాస్ మాట్లాడుతూ,కుష్టు వ్యాధిగ్రస్తులను తొలి దశలోనే గుర్తించి,వారికి పూర్తి చికిత్స అందించి,ఏ ఒక్క రోగి కూడా అంగవైకల్యం బారిన పడకుండా వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.కుష్టు వ్యాధి లక్షణాలు శరీరంపై స్పర్శ లేని మచ్చల కనిపిస్తే ప్రజలు ఎవరికి వారే స్వచ్ఛందంగా వైద్య సిబ్బందినీ సంప్రదించే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పాఠశాల,కళాశాల విద్యార్థులకు,స్వయం సహాయ బృందాల సభ్యులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.జిల్లా టీకాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. రవికుమార్ నాయక్ మాట్లాడుతూ కుష్టు వ్యాది పాపం చేయడం ద్వారా,శాపం వల్ల రాదని ప్రజలను చైతన్య పరిచాలన్నారు.కుష్టువ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే కేవలం6నెలలు మాత్రమే మందులు వాడిన ద్వారా కుష్టు వ్యాధి పూర్తిగాతగ్గుతుందని,ఈ విధంగా 2030 సంవత్సరం వరకల్లా కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లేప్రా ఇండియా ప్రతినిధులు నరసింహస్వామి, కామేశ్వరరావు,డిప్యూటీ పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి,ఆకుతోట మధుమోహన్, వెంకటయ్య, ఆజాద్ జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది,డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పైసా ఖర్చు లేకుండా ఉచిత ఇసుకను సప్లై చేయాలే...

**- పేదోళ్ల కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే నిర్ణయం చాలా గొప్పది - తాత ముత్తాతల ఆస్తి పోతుంటే ఏం చేస్తున్నడు మంత్రి**

**- ప్రతిపక్షంలో మాట్లాడిన మాటలు గుర్తుకు లేవా - స్థానిక అవసరాలకు ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలే**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 24 అక్షరం న్యూస్**

మంథని నియోజకవర్గంలో పైసా ఖర్చు లేకుండా పేద వర్గాలకు ఉచిత ఇసుకను సప్లై చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు, గురువారం జిల్లా కలెక్టర్‌కు సాండ్ టాక్సీ లేకుండా ఉచిత ఇసుక పాలసీని అమలుచేయాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే పేద వర్గాల కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారని, పేదలు ఇండ్లు కట్టుకోవడానికి ఉచితంగా ఇసుకను అందించేలా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేకు ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారని, మంథని ఎమ్మెల్యేకు ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారని, అయితే పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఉన్న ఆలోచన, ఆరాటం మంథని ఎమ్మెల్యేకు ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆనాడు తాత ముత్తాతల ఆస్తి అయిన ఇసుకను అక్రమంగా తరలించుకుపోతున్నారని మాట్లాడిన ఎమ్మెల్యే ఈనాడు ఇసుక లారీలకు లారీలు తరలిపోతున్నా ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు అధికారపక్షంలోకి వచ్చాక మర్చిపోయారా అని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు దోచుకుపోతున్నారని గగ్గోలు పెట్టిన మంత్రి ఈనాడు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. పెద్దపల్లిలో స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇస్తుంటే పక్కనే ఉన్న మంథనిలో సాండ్ టాక్స్ ఎందుకు అమలు చేస్తున్నారని, అంటే ఎమ్మెల్యే స్థాయి వాళ్లు మాత్రమే ప్రజల గురించి ఆలోచన చేస్తారని, ఎమ్మెల్యేకంటే పైస్థాయిలో ఉన్నవాళ్లకు ప్రజల గురించి అవసరం లేదా అని ఆయన అన్నారు.ఎమ్మెల్యే, ఆయన కుటుంబం స్థానికంగా ఉంటే పేద వర్గాల స్థానిక అవసరాల గురించి తెలిసేదని, కానీ మంథని ఎమ్మెల్యే కుటుంబం ఇక్కడ ఉండరని, ఈ ప్రాంత ప్రజలపై వాళ్లకు ప్రేమ లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరిచి పేద వర్గాల గురించి ఆలోచన చేయాలని, స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుకను అందించేలా చర్యలు తీసుకోవాలని, సాండ్ టాక్స్‌ను రద్దు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా భారీ

**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 24 అక్షరం న్యూస్బీ**

పెద్దపల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ భారీ, ప్రధాన కార్యదర్శిగా సోమిశెట్టి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా బి. అజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎండి జహంగీర్, కోశాధికారిగా ఎండి అఫ్జల్ ఎన్నికయ్యారు. ఈనెల 18 నుండి 20 వరకూ నిర్వహించిన నామినేషన్ ప్రక్రియలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పదవికి ఒకరు చొప్పున బరిలో నిలవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన వారిని అసోసియేషన్ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భారీ, తిరుపతి మాట్లాడుతూ లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.





# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**8 నుండి 12 శాతం తేమ ఉన్న పత్తిని మార్కెట్ కు తీసుకురావాలి**

**మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి ప్రవీణ్**



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 24 అక్షరం న్యూస్**

వ్యవసాయ మార్కెట్ కమిటీ పెద్దపల్లి మార్కెట్ యార్డు మరియు శ్రీరామ జిన్నింగ్ మిల్ నందు సిసిఐ మరియు మార్కెటింగ్ అధికారులచే పత్తి యొక్క నాణ్యత ప్రమాణాలు మరియు తేమ శాతం పరిశీలించడం జరిగినది.రైతులు పత్తిని మార్కెట్ యార్డుకు లేదా సీసీఐ కొనుగోలు సెంటర్ కు తీసుకువచ్చె సమయంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటూ తేమ శాతం 8% నుండి 12% లోపు తీసుకువచ్చినచో సి.సి.ఐ., అధికారులు పత్తిని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో సిసిఐ సెంటర్ ఇంచార్జ్, జిల్లా మార్కెటింగ్ అధికారి పెద్దపల్లి, జిన్నిమిల్లు యాజమాన్యం, ఉన్నత శ్రేణి కార్యదర్శి పృధ్విరాజ్, కార్యదర్శి గ్రేడ్ 2 పాల్గొనడం జరిగినది.

# కోర్టు తీర్పు...

## నిర్దోషులుగా బొల్లోనిపల్లి వాసులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 24 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామంలో రెండేళ్ల క్రితం ములుకనూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో నలుగురిని నిర్దోషులుగా కోర్టు తీర్పు వెలువరించింది. బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన బొల్లి వెంకటేష్, బొల్లి సుమన్, బొల్లి ఐలయ్య, భూక్య బాలు పై కేసు నమోదైంది.పోలీసులు హనుమకొండ జిల్లా కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన కోర్టు ఆధారాలు లేకపోవడంతో కేసులో ఉన్న నలుగురిని నిర్దోషులుగా తేల్చిచెప్పింది.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రాజకుమార్ నియామకం



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 24(అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులుగా పొత్కపల్లి మీసేవ నిర్వాహకుడు బండారు రాజ్ కుమార్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బైరి శంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగిన మీసేవ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని కోసం ఈ ఎస్ డి కి వినతి పత్రం సమర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర మీ సేవ ఫెడరేషన్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు బైరి శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నూతనంగా రాష్ట్ర పార్టీలోకి పెద్దపల్లి జిల్లా నుండి ఇద్దరికి చోటు కల్పించారు అందులో ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన మీసేవ ప్రతినిధి బండారు రాజ్ కుమార్ ను కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా మీసేవ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు రాజకుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు నాతోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా మీసేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని బండారి రాజ్ కుమార్ తెలిపారు

# లోకాయుక్త ఆదేశాలతో రెవెన్యూ రికార్డుపై విచారణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 24(అక్షరం న్యూస్):**

లోకాయుక్త ఆదేశాలతో విచారణాధికారి మత్తె కౌశ భీమదేవరపల్లి మండలంలోని తహసీల్దార్ ఆఫీసులో, వంగర శివారులో 709/3 సర్వే నంబరులో గురువారం విచారణ చేపట్టారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరకు చెందిన పింగిళి జైపాల్ రెడ్డి కూతురు ప్రత్యూష లోకాయుక్తలో పిర్యాదు చేసారు. తమకు చెందిన భూమిని ఇదే గ్రామానికి చెందిన ఐత నాగయ్య అనే వ్యక్తి పట్టా చేసుకున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో లోకాయుక్త విచారణాధికారి వంగర శివారులోని 709/3 సర్వే నంబరులో మోఖ, తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు విచారణ జరిపారు. దానం ద్వారా సదరు భూమి నాగయ్యకు సంక్రమించినట్లు భూరికార్డులు లోకాయుక్త అధికారికి నివేదించినట్లు తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# సమయ పాలనేది...?

## ఉదయం 10.30 దాటిన కార్యాలయానికి రాని రెవెన్యూ సిబ్బంది

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 24 (అక్షరం న్యూస్)**

గంగారం మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు బుధవారం ఉదయం 10.30 గంటల వరకు ఒక్క అధికారి కుడా కార్యాలయానికి రాలేదు వివిధ పనుల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి వస్తున్న వారు అధికారులు సిబ్బంది లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు ఉన్నతా అధికారులు చోరవ తీసుకోని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు.

# గౌడన్నలకు 'కాటమయ్య రక్షణ కవచం' కిట్ల పంపిణీ



**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 24 అక్షరం న్యూస్**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 250 మంది కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.....

కల్లు గీత ప్రమాదకరమైన వృత్తని, తాటి చెట్లు ఎక్కి దిగేటప్పుడు ప్రమాదవశాత్తు జారిపడిన సంఘటనలు అనేకమని, ఈ ప్రమాదాల్లో కొందరు గాయపడగా, మరి కొందరు మృత్యువాత పడ్డారని,ఇక నుంచి ఏ ఒక్క గీత కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలని మానవీయ కోణంలో ఆలోచించి ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను తయారు చేయించిందని పేర్కొన్నారు. రక్షణ కవచం ద్వారా 6పరికరాలున్న కిట్‌ను ప్రతి గీత కార్మికునికి అందిస్తున్నామన్నారు.నియోజక వర్గంలో 1600 మంది గీత కార్మికులుండగా, తొలి దశలో 250 మందికి రక్షణ కవచాలు అందించామని, రెండో విడతలో మిగితా వారికి అందించేందుకు ప్రయత్నిస్తామని, ప్రమాదాల నివారణ కోసం గీత కార్మికులు తప్పనిసరిగా రక్షణ కవచాలను ధరించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.కిట్లను విడుతల వారీగా అందరికీ అందజేస్తామని, ఎవరు నిరుత్సాహ పడవద్దని అన్నారు.

బీసీ సంక్షేమశాఖ జిల్లా అభివృద్ధి అధికారి అనిల్, ఎం.ప్రకాశ్ మాట్లాడుతూ.... వచ్చే నవంబర్ మాసంలోగా గీత కార్మికులందరికీ రక్షణ కవచాలు పంపిణీ చేస్తామని, రక్షణ కవచాల పంపిణీలో మానకొండూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, ఒగ్గె దామోదర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పడాల శంకరయ్య, గోపు మల్లారెడ్డి, గోపగోని బస్వాగౌడ్, నోముల అనిల్, ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి పి.శ్రీనివాస్ రావు, సర్కిల్ ఇన్ స్పెక్టర్ సాయిబాబా, బీసీ సంక్షేమశాఖ ఏపీసీడబ్ల్యూ టి.సంపూర్ణ, హెచ్.డబ్ల్యూవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా కూరెళ్ల ఉపేందర్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబరు 24:**

ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన కూరెళ్ల పెద్దఉపేందర్ ను నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు, అదేవిధంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా కూరెళ్ల వేదకుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కూరెళ్ల పెద్దఉపేందర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్యవైశ్య మహాసభను మరి%శీ%త బలోపేతం చేయడానికి అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సేవాభావ కాం క్రమాలు చేపట్టి సేవ నిరతిని చాటుకుంటూ అందరికి ఆదర్శంగా నిలువడమే లక్ష్యంగా పని చేస్తామని, అందుకు అందరి సహకారం అవసరమని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యకుడు అమరనాధ ల క్ష్మీనారయణ, మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణలక్ష్మిషాదీముబారక్ చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 24/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణకేంద్రంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మే రకు గురువారంకాంగ్రెస్ పార్టీనాయకులతో కలిసిలబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదిము బారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈసంద ర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం పేదప్రజలకు అండగా ఉంటుందని అ న్నారు ఈకార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా ప ట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ పట్టణ ఉపా ధ్యక్షుడు ఇంతియాజ్ మునిసిపల్ కౌన్సిల ర్ నీలకంఠం మండలగిర్దావర్ శ్రీనివాస్ కాం గ్రెస్ పార్టీ మైనారిటీనాయకుడుమాజీ జడ్పి టిసి షేక్ గయాజుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు నునుగొండ శ్రీనివాస్ విద్యాసాగర్ తి రుపతి అజహర్ మాజీ ఎంపీటీసీ షేక్ షకా వత్ అలి సయ్యద్ గఫార్ పోచయ్య తదిత రులు పాల్గొన్నారు


# పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 24:**

మండలంలోని కోమల్ల పశువైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి వై.రాధాకిషన్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడి డాక్టర్ నర్సయ్య. డాక్టర్ ఎస్కి ఆసీప సిబ్బంది శేషమ్మ, సంధ్య, పశుమిత్ర శివ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు మంత్రిపదవి రావాలని ప్రత్యేక పూజలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 24/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి రావాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ గురువారం సాయిబాబా ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు ఎల్లారెడ్డి ఎ మ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు ఆయన ఎన్నోరకాలుగా సేవలను అందిస్తున్నారని మంత్రి పదవితో ఎల్లారెడ్డి నియోజక వర్గం అభివృద్ధిలో దూసుకుపోతుం దనిఅన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అ ధ్యక్షుడు కురుమసాయిబాబా నునుగొండ శ్రీనివాస్ విద్యాసాగర్ నీలకంఠం గాదెతిరు పతి తదితరులు ఉన్నారు.

# కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం

సన్న వడ్లకు రూ. 500 బోనస్. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు







**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 24 అక్షరం న్యూస్:**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తామని, వడ్ల కటింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే ఉన్నంతకాలం కటింగ్ అనే పదానికే తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ లో సన్న రకాల వడ్లకు సైతం కటింగ్ లేకుండా క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతుల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ నేతలు రైతుల్లో కావాలని అపోహలు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే యాసంగి నుండి రైతు భరోసా క్వింటాలుకు రూ. 7,500 చెల్లించడం జరుగుతుందని ప్రకటించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి పృథ్వీరాజ్, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు

గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 24 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించబడ్డ అన్నయ్య గౌడ్ పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్నయ్య నియమాకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా ఇలా కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలోపెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# కార్మికుల సౌకర్యాలు మెరుగుపరచాలని హెచ్ ఎం ఎస్ నాయకుల డిమాండ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 24 అక్షర న్యూస్**

ఏసియా లోనే అతిపెద్ద లాంగ్వాజ్ ప్రాజెక్ట్ అయిన ఏ ఎల్ పి లో కార్మికులకు కనీస సదుపాయాలు కూడా యాజమాన్యం అందించలేకపోతుందని ఎస్ఎంఎస్ ఏ ఎల్ పి బ్రాంచ్ నాయకులు ఆరోపించారు. ఏ ఎల్ పి లో నూతనంగా మరియు పాత కార్మికులు సుమారుగా 1860 ఉన్నారు వారికి అందుబాటులో ఉండవలసిన సదుపాయాల లో లాకర్లు అందుబాటులో లేవు 1860 మందికి 1100 లాకర్లు అందుబాటులో ఉన్నాయి ఇందులో మినిమం 30 శాతం లాకర్లు కాంట్రాక్ట్ కార్మికులు ఉపయోగిస్తున్నారు సింగరేణి కార్మికులకు లాకర్లు అందుబాటులో లేక చెట్ల కింద మరియు బైక్ షెడ్లలో కార్ల దగ్గర బట్టలు మార్చుకొని ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిని హెచ్ఎంఎస్ యూనియన్ ఏ ఎల్ పి బ్రాంచ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది వెంటనే అధికారులు స్పందించి కొత్త లాకర్లు చేపించాలని హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మృతి

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 24 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం రత్నాపూర్ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులు శ్రీ వివేకానంద కలికోట రాజయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియలు గ్రామంలో జరిగాయి. గత కొన్ని సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందాడు. ఈయన మృతి పట్ల మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మాజీ వార్డ్ మెంబెర్ బొంగురాల రవి, సంఘం నాయకులు కలికోట.భూమయ్య, కలికోట.రమేష్, కమిటీ సభ్యులు మరియు కుల సభ్యులు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.

# రైతు రుణమాఫీ చేయమంటే కుంటిసాకులు చెబుతున్న కాంగ్రెస్

ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయలేకే హైడ్రా డ్రామా

పట్టుభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలి లక్ష్యానికి చేరువగా బిజెపి సభ్యత్వ నమోదు

బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 24 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రైతులకు రైతు భరోసా ఖరీఫ్ రబీ రెండు సీజనులు పూర్తయినా రైతులకు ఇచ్చిన హామీలలో రూ.15వేల పంటపెట్టుబడి మాత్రం రైతులకు రాలేదని భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ధ్వజమెత్తారు గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమయ్యారని హామీలు నెరవేర్చలేకే హైడ్రా డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు రుణమాఫీ ఎంతమంది రైతులకు ఇచ్చారని నిలదీశారు రేషనుకార్డు లేదని ఆదాయ పన్ను తదితర కారణాలు చెప్పి అనేకమంది రైతులకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు పట్టాపాసుపుస్తకం ఉన్న ప్రతీ రైతుకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు రాహుల్ గాంధీ హామీలు ఉత్తవే.. ఎన్నికల సందర్భంగా వరంగల్లో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీ పథకాల అమలు గురించి హామీ ఇచ్చారని అందులో ఒకేఒక్క హామీ అమలువుతోందన్న ఆయన మిగతా అయిదు గ్యారెంటీల అమలు నుండి తప్పించుకోవడానికి హైడ్రా మూసీ నది ప్రక్షాళన పేరుతో నాటకాలుడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఇచ్చిన హామీలకే దిక్కులేదని ఎద్దేవ చేశారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం.. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పంటను ప్రైవేటు దళారులకు అమ్ముకునే పరిస్తితి దాపురించిందని కొనుగోలు సెంటర్ల ప్రారంభం పేరుతో ఎమ్మెల్యేలు కాలాయాపన చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు రైతుబంధు రైతుభరోసా పథకాలు అమలు చేస్తారా లేదా అని ఆయన కాంగ్రెస్ సర్కారును సూటిగా ప్రశ్నించారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటని హామీలు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో బిజెపి నాయకులు పల్లె సదానందం పర్శ సమ్మయ్య ఠాకూర్ రాంసింగ్ శనిగరపు రమేష్ అక్కెపల్లి క్రాంతి వెల్లంపల్లి శ్రీనివాసరావు బెజ్జంకి దిలీప్ కుమార్ శివంగారి సతీష్ ఎండి ఫహీం మొలుగూరి రాజవీరు జంగ చక్రధర్ రెడ్డి పెండ్యాల కరుణాకర్ పుట్ట రవి పెండ్యాల కుమార్ కాసనగొట్టు విజయ్ ముస్త్యాల సంతోష్ కొమిరిశెట్టి రమేష్ శాతరాజు నరేష్ మోర మనోహర్ భూషనవేని శ్రీనివాస్ బండ కరుణాకర్ ఠాకూర్ సతీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో అలర్ట్

తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్గఢ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం



**జ్యోతి నగర్ అక్టోబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, చతీష్ ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో అంకిత్ గోయల్, .,, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గడ్చిరోలి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ)గారు అధ్యక్షత వహించి, రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెదట గా రామగుండం పోలీస్ కమీషనర్ గారు, ఆసిఫాబాద్ ఎస్పీ గారు, భూపాలపల్లి ఎస్పీ గారు, మంచిర్యాల డీసీపీ , రాఘవేంద్ర రావు, ఎసిపి రామగుండం రామగుండం కమీషనరేట్ ఆఫీస్ లో ఉన్న హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశం కి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సమావేశం లో అధికారులు మాట్లాడుతూ... మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, %చీదీఔ% వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, మహారాష్ట్ర ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవా ల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో . ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి , కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం, అంకిత్ గోయల్ ఐపీఎస్ డిఐజి, గడ్చిరోలి, అజయ్ శర్మ డిఐజి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, అజయ్ శర్మ డి ఐ జి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, కళ్యాణ్ ఎలేసెల ఐపీఎస్ ఎస్పీ కన్కెర్, వై.పి సింగ్ ఐపీఎస్ ఎస్పీ మొహాల మన్పూర్, నీలోత్పల్ ఐపీఎస్ ఎస్పీ గర్చిరోలి, నూరుల్ హసన్ ఐపీఎస్., ఎస్పీ భాంద్ర, ముమ్మక్క సుదర్శన్ ఐపీఎస్ ఎస్పీ చంద్రాపూర్, గోరక్ బామరె ఐపీఎస్ ఎస్పీ గొండియా కిరణ్ కారే ఐపీఎస్ ఎస్పీ భూపాలపల్లి, శ్రీనివాసులు ఎస్పి ఆసిఫాబాద్. రాబిన్సన్ గురియా ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ నారాయణపూర్, దినేష్ సింహ ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ బీజాపూర్, ఏ భాస్కర్ ఐపీఎస్ డిసిపి మంచిర్యాల, ఎం రమేష్ ఐపీఎస్ ఎడిషన్ ఎస్పి అడ్మిన్ గడ్చిరోలి, విశాల్ నాగార్గోజే డి.ఎస్.పి ఆపరేషన్ గడ్చిరోలి ,వి రాఘవేంద్రరావు ఏసిపి స్పెషల్ బ్రాంచ్ రామగుండం, రవీంద్ర భోసలే ఎస్డిపిఓ కురఖేడ, సూరజ్ జగతప్ ఎస్డిపిఓ,గడ్చిరోలి, జగదీష్ పాండే ఎస్డిపిఓ పెందరి, చైతన్యకాడం ఎస్డిపిఓ ఈటపల్లి, యోగేష్ రత్నాకర్ ఎస్ డి పి ఓ, హేడారి, అజయ్, కొకటే, ఎస్డిపిఓ అహిరి అమర్ మోహిత్, ఎస్డిపిఓ, భామ్రాగడ్,, శశికాంత్ దసుర్ కర్ ఎస్డిపిఓ, జిమలగట్ట, సందీప్ నాయక్ ఎస్డిపిఓ సిరంచ, షేరెనిక్ లోదా ఐపిఎస్., అడిషనల్ ఎస్పీ అహెరి , తదితరులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 24 అక్షరం న్యూస్:**

ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం రామగిరి తాసిల్దార్ కార్యాలయంను ఆయన సందర్శించారు. మండలంలో ని బుధవారం పేట గ్రామ సింగరేణి భూసేకరణ మరియు జాతీయ రహదారులు, మీసేవ ద్వారా జారీ చేయు ధ్రువీకరణ పత్రాలు ఇతర సమస్యలపై సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు భూ సమస్యలను పెండింగ్ లేకుండా పనులను పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తాసిల్దారు కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ బోర్కరి రామచందర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సంపత్, ఆర్ఐ లు, కే మహేష్, నిహారిక, సర్వేయర్ రాధిక, కుమార్ తదితరులు ఉన్నారు.

# ఇన్‌స్టంట్ రుణమా..? ఈ విషయాలు తెలుసుకున్నాకే..!



రుణం తీసుకోవాలంటే ఒకప్పుడు బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వచ్చేది. డిజిటల్ యుగంలో ఆ బాధ తప్పింది. రుణం తీసుకోవడం సులువైపోయింది.అనుకున్నదే తడవుగా ఇప్పుడు లోన్ లభిస్తోంది. సింగిల్ క్లిక్‌తో ఎటువంటి డాక్యుమెంట్లూ తీసుకోకుండానే పని పూర్తయిపోతోంది. సులువుగా ఇన్‌స్టంట్ రుణాలు లభిస్తుండడంతో ఈ తరహా లోన్లకు ఆదరణ పెరుగుతోంది. ఒకవేళ మీరూ ఈ తరహా రుణాలు తీసుకోవాలనుకుంటే.. అంతకంటే ముందు కొన్ని విషయాలు తెలుసుకోవడం తప్పనిసరి.ఎంచుకోండి ఇలా..ఇన్‌స్టంట్ లోన్ కోసం ఆన్‌లైన్‌లో వెతికితే ఎక్కువ సంఖ్యలో రుణ సంస్థలు దర్శనమిస్తాయి. అందులో రుణాలకు సంబంధించిన నియమ నిబంధనలు పాటిస్తున్న సంస్థను ఎంపిక చేసుకోండి. కస్టమర్ రివ్యూ, రేటింగ్‌లు చూస్తే రుణదాత గురించి మరిన్ని విషయాలు తెలుస్తాయి. పారదర్శక విధానాలు, సురక్షితమైన ఆన్‌లైన్ లావాదేవీలు, న్యాయమైన రుణ పద్ధతులు ఉంటే అది మంచి రుణ ప్లాట్‌ఫామ్‌గా గుర్తించొచ్చు. టర్మ్స్ అండ్ కండీషన్స్ చదవడం ముఖ్యం.ఎలాంటి రుణానికైనా వడ్డీ రేట్లు చాలా కీలకం. తక్షణ రుణాలు పొందడం సులువైనప్పటికీ.. సాధారణ రుణాలతో పోలిస్తే ఎక్కువ మొత్తంలో వడ్డీ ఉంటుంది. వీటితో పాటు లేట్ పేమెంట్ ఫీజు, ప్రీ పేమెంట్ ఫీజు, ప్రాసెసింగ్ రుసుముల విధిస్తారు. ఈ రుసుంలు ఎంత మొత్తంలో ఉండబోతున్నాయనేది ముందుగానే తెలుసుకోవాలి.ఆర్థిక ఇబ్బందులు ఎప్పుడైనా ఎదురు కావొచ్చు. రుణం తిరిగి చెల్లించే సమయంలోనూ అలాంటి పరిస్థితులు ఎదురుకావొచ్చు. అలాంటప్పుడు ఆ రుణాన్ని పొడిగించుకునేందుకు ఆ సంస్థలో వెసులుబాటు ఉందో లేదో ఆరా తీయాలి. రుణ గ్రహీత సరైన కారణం చెబితే రుణదాతలు తిరిగి చెల్లించే సమయాన్ని పొడిగించొచ్చు. దీంతో ఆలస్య చెల్లింపులు, రుణ ఎగవేత ముద్ర నుంచి తప్పించుకోవచ్చు.ఆర్థిక లావాదేవీల విషయంలో కస్టమర్ సపోర్ట్ కీలకం. రుణం తీసుకునేటప్పుడు, తీసుకున్నాక కొన్నిసార్లు ప్రశ్నలు తలెత్తుతుంటాయి. వాటిని ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడానికి మెరుగైన కస్టమర్ సపోర్ట్ కలిగిన రుణదాతల్ని ఎంచుకోండి. చాట్, ఫోన్‌కాల్స్, ఇ-మెయిల్స్.. వంటి బహుళ సాధనాల ద్వారా తక్షణమే పరిష్కరించే సామర్థ్యం ఉన్న ప్లాట్‌ఫామ్ అయితే మరీ మంచిది.అత్యవసర పరిస్థితుల్లో మనకు రుణం అవసరం అవుతుంది. అలాంటప్పుడు ఎంత మొత్తంలో రుణాన్ని తీసుకోవాలో ముందుగానే నిర్ణయించుకోండి. సులువుగా లోన్ ఇస్తున్నారని అవసరానికి మించి తీసుకుంటే తిరిగి చెల్లించడం కష్టంగా మారొచ్చు. దీని కోసం నెలవారీ ఆదాయం, ఆర్థిక స్థిరత్వం వంటి విషయాలను ఓసారి సమీక్షించుకోండి. ఆ తర్వాతే రుణం విషయంలో ముందడుగు వేయండి.

# జీమెయిల్ మూసివేస్తారంటూ ప్రచారం.. గూగుల్ క్లారిటీ

గూగుల్‌కు చెందిన ఇ-మెయిల్ సర్వీస్ జీమెయిల్ సేవలను నిలిపివేస్తారంటూ సోషల్‌మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి.ఆగస్టు 1 నుంచి ఈ సర్వీసులు నిలిచిపోనున్నాయన్నది ఆ పోస్టుల సారాంశం. దీనిపై గూగుల్ స్పష్టతనిచ్చింది. తమ సేవలు యతాథతంగా కొనసాగుతాయని వెల్లడించింది.ఏళ్లుగా లక్షలాది మందికి ఇ-మెయిల్ సేవలు అందిస్తున్న జీమెయిల్ త్వరలో మూతపడబోతోందని, 2024 ఆగస్టు 1 నుంచి ఈ సర్వీసులు నిలిచిపోనున్నాయంటూ ఓ స్క్రీన్‌షాట్ సామాజిక మాధ్యమాల్లో కొన్ని రోజులుగా చక్కర్లు కొడుతోంది. ఇకపై మెయిల్స్ పంపించడం గానీ, పొందడం గానీ చేయలేరంటూ జీమెయిలే స్వయంగా ఓ యూజర్‌కు తెలియజేసినట్లు ఆ స్క్రీన్‌షాట్‌లో ఉంది. అది కాస్తా ఎక్స్, టిక్‌టాక్‌లో వైరల్‌గా మారింది. దీంతో చాలామంది జీమెయిల్ యూజర్లు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రచారంపై గూగుల్ స్పందించింది. జీమెయిల్ అధికారిక ఎక్స్ ఖాతా నుంచే ఈ సేవలు కొనసాగుతాయంటూ ఓ పోస్ట్ పెట్టింది. తద్వారా సోషల్‌మీడియాలో జరుగుతున్న అబద్ధపు ప్రచారానికి చెక్ పెట్టింది. ఈ ప్రచారంపై టెక్ నిపుణులు సైతం ఆందోళన వ్యక్తంచేశారు. ఈ తరహా ప్రకటనలను ఆదిలోనే అంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నుంచి జీమెయిల్ తన హెచ్‌టీఎంఎల్ వెర్షన్ సర్వీసులను మాత్రమే నిలిపివేసింది. నెట్‌వర్క్ సరిగా లేని సమయంలోనూ ఇ-మెయిల్స్ పొందడం ఈ సర్వీసుల ఉద్దేశం. రెగ్యులర్ ఇ-మెయిల్ సేవలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.

# ఫేక్ ఐఫోన్ డెలివరీపై కస్టమర్ ఆగ్రహం.. స్పందించిన సంస్థ




ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోళ్లకు సంబంధించిన వార్తలు ఈ మధ్య తరచూ వైరల్‌గా మారుతున్నాయి. ఓ వస్తువు బుక్ చేస్తే మరో వస్తువు డెలివరీ కావడం..లేదా వాడిన వస్తువో, నకిలీదో తెచ్చి ఇవ్వడం వంటి ఘటనలు సోషల్‌మీడియా వేదికగా బయటకొస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి అనుభవమే ఓ వినియోగదారుడికి ఎదురైంది. ఈ విషయాన్ని అతడు ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. సోషల్‌మీడియాలో పాపులర్ అయిన గబ్బర్ సింగ్ అనే వ్యక్తి తాజాగా అమెజాన్ నుంచి ఐఫోన్ 15 (%ఆూష్త్రశీఅవ% 15)ను ఆర్డర్ చేశాడు. డెలివరీ అందాక అది నకిలీ ఫోన్ అని గుర్తించి ఆశ్చర్యపోయాడు. ఈ విషయాన్ని తన ఫాలోవర్లతో పంచుకున్నాడు. 'అమెజాన్ నాకు నకిలీ ఐఫోన్ 15ను డెలివరీ చేసింది. ఇందులో కేబుల్ కూడా లేదు. మీరు కూడా ఎప్పుడైనా ఇలాంటి సమస్య ఎదుర్కొన్నారా?' అని ఎక్స్‌లో పోస్ట్ చేసి, అమెజాన్‌కు ట్యాగ్ చేశాడు.గబ్బర్ చేసిన పోస్ట్ అతి తక్కువ సమయంలోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అమెజాన్ విషయంలో తమకు ఎదురైన అనుభవాలను నెటిజన్లు కామెంట్ల రూపంలో పంచుకున్నారు. 'లాప్‌ట్యాప్ బుక్ చేస్తే వాక్యూమ్ క్లీనర్ వచ్చింది' అని ఒకరు.. 'నోకియా 42 5జీ మొబైల్ ఆర్డర్ చేస్తే ఛార్జర్ లేకుండా డెలివరీ చేశారని ఇంకొకరు పేర్కొన్నారు. అమెజాన్ సర్వీసులు బాగాలేవు అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశాడు. దీనిపై అమెజాన్ స్పందించింది. 'ఇలా జరిగినందుకు మమ్మల్ని క్షమించండి. ఆర్డర్ వివరాలు తెలియజేస్తే 6-12 గంటల్లో మీకు సాయం చేస్తాం' అంటూ సమాధానం ఇచ్చింది. ఐఫోన్ కోసం వెచ్చించిన మొత్తాన్ని పూర్తిగా రిఫండ్ చేయాలని గబ్బర్ అమెజాన్‌ను కోరాడు. దీంతో తన వద్ద ఐఫోన్ తీసుకుని, రిఫండ్‌ను ప్రాసెస్ చేసినట్లు ఆ వ్యక్తి మరో పోస్ట్‌లో పేర్కొన్నాడు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## కాఫీ ఇలా చేస్తే హెల్దీగా ఉండొచ్చు!



కప్పు కాఫీ తాగనిదే రోజు మొదలవ్వదు చాలామందికి. కాఫీ ఆరోగ్యానికి అంత మంచిదికాదని తెలిసినా కాఫీని మానడం అంత ఈజీ కాదు. పని ఒత్తిడి, తలనొప్పి లాంటివి తగ్గించుకోడానికి ఓ కాఫీ సిప్ వేయాల్సిందే.అయితే కాఫీ తయారుచేసేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా కాఫీతో కలిగే దుష్ప్రభావాలను తగ్గించుకొని, మరిన్ని కాఫీ చేసుకోవడం కోసం ఇన్‌స్టంట్ పౌడర్ కొనేబదులు నాణ్యమైన కాఫీ గింజలను వాడి ఫిల్టర్ కాఫీ చేసుకోవడం వల్ల రసాయనాల ఎఫెక్ట్‌ను తగ్గించుకోవచ్చు. అలాగే చక్కెర లేకుండా కాఫీ తాగడం వల్ల అదనపు క్యాలరీలను తగ్గించుకోవచ్చు.ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల ఎసిడిక్ ప్రాబ్లమ్స్ వస్తుంటాయి. అందుకే ఏదైనా తిన్న తర్వాత కాఫీ తాగడాన్ని అలవాటు చేసుకోవాలి.కాఫీ తయారుచేసేటప్పుడు చిటికెడు యాలకుల పొడిని కలపడం వల్ల కాఫీకి మంచి ఫ్లేవర్ రావడంతో పాటు కాఫీ వల్ల కలిగే ఎసిడిటీని తగ్గించవచ్చు. అలాగే కాఫీలో దాల్చిన చెక్క వేస్తే రుచి మరింత పెరగడంతోపాటు డయాబెటిస్ కంట్రోల్ లో ఉంటుంది.కాఫీలో ఉండే కెఫీన్ శరీరంలోని వాటర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది . కాబట్టి కాఫీ తాగిన పది నిమిషాల తర్వాత మంచి నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి.సాయంత్రం, రాత్రి వేళల్లో కాఫీ తాగకపోవడమే బెటర్. ఎందుకంటే కెఫీన్ నిద్రపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. నిద్రపట్టకుండా చేస్తుంది. అలాగే స్పైసీ, ఫ్రైడ్ ఫుడ్స్ తిన్న తర్వాత కాఫీ తీసుకోకూడదు.కాఫీ పైన క్రీమ్ వాడేవాళ్లు ఫ్రక్టోజ్, ట్రాన్స్‌ఫ్యాట్ తక్కువ మోతాదులోఉన్న క్రీమ్ మాత్రమే ఎంచుకోవాలి.కాఫీ తాగడాన్ని ఆస్వాదించాలంటే ప్రశాంతంగా కూర్చొని... నెమ్మదిగా సిప్ చేస్తూ తాగాలి. అప్పుడే రిలాక్సేషన్ దొరుకుతుంది. ఉరుకులు పరుగుల మధ్యలో కాఫీ తాగడం వల్ల ఉపయోగం ఉండదు.జీర్ణ సమస్యలున్న వాళ్లు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, యాంగ్జైటీ, డిప్రెషన్ సమస్యలున్న వారు కాఫీ తాగకపోవడమే మంచిదని డాక్టర్లు సూచిస్తున్నారు. అలాగే పిల్లలకు కూడా కాఫీ ఇవ్వకూడదు. కాఫీ తాగే పిల్లలతో పోలిస్తే తాగని పిల్లల్లలో ఎదుగుదల సక్రమంగా ఉంటుందని స్టడీల్లో తేలింది.

## మధుమేహ వ్యాధిగ్రస్తులు బ్రకోలీని ఎందుకు తినాలో తెలుసా?




మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించాలంటే వారి ఆహారంలో కూరగాయలను ఎక్కువగా చేర్చుకోవాలి. గింజలు మరియు ఆకుకూరలు అధిక మొత్తంలో విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటాయి మరియు తినేటప్పుడు, అవి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులు సాధారణంగా అన్ని కూరగాయలను ఎక్కువగా తినమని సలహా ఇస్తారు, అయితే వారు బ్రకోలీని ఎక్కువగా తినమని సలహా ఇస్తారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడేవారు ఈ బ్రకోలీని ఎక్కువగా తినడం మంచిది.

**బ్రోకలీ మరియు మధుమేహం**

సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక కథనం మధుమేహం ఉన్నవారు బ్రోకలీని తినాలని సూచించింది.స్వీడన్‌లోని లండ్ యూనివర్శిటీకి చెందిన ఫ్యాకల్టీ ఆఫ్ మెడిసిన్ పండితులు మరియు గోథెన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలోని సహల్‌గ్రెన్స్కా అకాడమీకి చెందిన పండితులు సంయుక్తంగా ఈ కథనాన్ని ప్రచురించారు.బ్రోకలీని తినే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు వ్యాధి యొక్క ప్రభావాలను సులభంగా నిర్వహించవచ్చని ఈ వ్యాసంలో వారు సూచిస్తున్నారు. ఎందుకంటే బ్రోకలీలో సల్ఫోరాఫేన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది.ఒంట్లో ఏం జరుగుతుందో మీ చర్మం చెప్పేస్తుంది ఒంట్లో ఏం జరుగుతుందో మీ చర్మం చెప్పేస్తుంది

**మొదటి దశ అధ్యయన వివరాలు**

అధ్యయనం యొక్క మొదటి దశలో, పరిశోధకులు డయాబెటిక్ ఎలుకలలోకి సల్ఫోరాఫేన్‌ను ఇంజెక్ట్ చేయడం ద్వారా ప్రారంభించారు. ఎలుకలలోకి ఇంజెక్ట్ చేసిన సల్ఫోరాఫేన్ వాటి కాలేయంలో కణాల ద్వారా ఉత్పత్తి అయ్యే గ్లూకోజ్ పరిమాణాన్ని నాటకీయంగా తగ్గిస్తుందని అతను కనుగొన్నాడు. మరియు ఇది రక్తంలో గ్లూకోజ్ వేగాన్ని మరియు హిమోగ్లోబిన్‌లో గ్లూకోజ్ వేగాన్ని తగ్గిస్తుందని అతను కనుగొన్నాడు.ఎలుకల శరీరంలో అదనపు గ్లూకోజ్ ఉత్పత్తిని సల్ఫోరాఫేన్ నిరోధిస్తుందని కూడా అతను కనుగొన్నాడు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు సాధారణంగా ఇచ్చే సల్ఫోరాఫేన్ వంటి మందులు గ్లూకోజ్ ఉత్పత్తిని తగ్గిస్తాయి.

**మొదటి దశ అధ్యయన వివరాలు**

అధ్యయనం యొక్క మొదటి దశలో, పరిశోధకులు డయాబెటిక్ ఎలుకలలోకి సల్ఫోరాఫేన్‌ను ఇంజెక్ట్ చేయడం ద్వారా ప్రారంభించారు. ఎలుకలలోకి ఇంజెక్ట్ చేసిన సల్ఫోరాఫేన్ వాటి కాలేయంలో కణాల ద్వారా ఉత్పత్తి అయ్యే గ్లూకోజ్ పరిమాణాన్ని నాటకీయంగా తగ్గిస్తుందని అతను కనుగొన్నాడు. మరియు ఇది రక్తంలో గ్లూకోజ్ వేగాన్ని మరియు హిమోగ్లోబిన్‌లో గ్లూకోజ్ వేగాన్ని తగ్గిస్తుందని అతను కనుగొన్నాడు.ఎలుకల శరీరంలో అదనపు గ్లూకోజ్ ఉత్పత్తిని సల్ఫోరాఫేన్ నిరోధిస్తుందని కూడా అతను కనుగొన్నాడు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు సాధారణంగా ఇచ్చే సల్ఫోరాఫేన్ వంటి మందులు గ్లూకోజ్ ఉత్పత్తిని తగ్గిస్తాయి.
మీరు చక్కెర ప్రియులా, స్వీట్స్ ఎక్కువగా తింటారా? మీరు బరువు పెరుగుతున్నారా? నిర్లక్ష్యం చేయవద్దుమీరు చక్కెర ప్రియులా, స్వీట్స్ ఎక్కువగా తింటారా? మీరు బరువు పెరుగుతున్నారా? నిర్లక్ష్యం చేయవద్దు

**రెండవ దశ అధ్యయన వివరాలు**

అధ్యయనం యొక్క రెండవ దశలో, టైప్ 2 డయాబెటిస్ ఉన్న 97 మందిని నియమించారు మరియు 12 వారాల పాటు గాఢమైన బ్రోకలీ జ్యూస్ ఇచ్చారు. ఈ అధ్యయనం యొక్క ఫలితాలు ఇతర మందులు తీసుకుంటున్న డయాబెటిక్ రోగులతో పోల్చబడ్డాయి.బ్రకోలీ జ్యూస్‌లోని సల్ఫోరాఫేన్ రక్తంలో గ్లూకోజ్ పరిమాణాన్ని తగ్గిస్తుందని ఈ అధ్యయనం కనుగొంది. అదే సమయంలో, ఈ బ్రోకలీ సారం ఎటువంటి దుష్ప్రభావాలను కలిగి ఉండదు. కానీ డయాబెటిక్ పేషెంట్లు వాడే మందుల వల్ల పొట్ట, కిడ్నీ వంటి అవయవాల్లో సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది.

**బ్రోకలీలో పోషకాలు**

బ్రోకలీ ఒక పోషక-దట్టమైన లెగ్యూమ్. ఇందులో ఫైబర్, విటమిన్ సి, విటమిన్ కె, ఐరన్, ప్రొటీన్ మరియు పొటాషియం వంటి అన్ని రకాల పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

అరకప్పు ఆవిరితో ఉడికించిన బ్రోకలీలో 27 కేలరీలు మరియు 3 గ్రాముల కార్బోహైడ్రేట్లు మాత్రమే ఉంటాయి. కాబట్టి మధుమేహంతో బాధపడేవారు బ్రకోలీని ఎక్కువగా తినవచ్చు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా కొత్తగూడెం లో కబడ్డీ పోటీలు

**కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, క్యాంప్ కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.24/ అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ ప్రకాశం స్టేడియంలో రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల సందర్భంగా కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ లను ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి క్యాంపు కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి కబడ్డీ పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో ప్రో కబడ్డీ కి ధీటుగా ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుగులో జరుగనున్నాయని,పోటీల ఆఖరి రోజు 30 వ తేదిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతిముత్యం, క్రిస్టఫర్, రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, హనుమంత్ రావు, రాంబాబు, పూనెం శ్రీను, మతిన్, గౌస్, నర్సింహా, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 27 న జరిగే స్వేరోస్ జాతీయ సభ గోడ పత్రిక ఆవిష్కరణ



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 24 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ కేంద్రంలో గురువారం రోజు స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో అక్టోబర్ 27 న జరిగే స్వేరోస్ జాతీయ సమావేశం బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు,ఈ జాతీయ మహా సభలో వ్యాపార రంగంలో లాభాలు ఎలా సాధించాలి, వ్యాపారం ఎలా చేయాలి అనే అంశమే ప్రదానంగా నిపుణులైన వ్యాపారవేత్తల ద్వారా సలహాలు సూచనలు వారి అనుభవాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి తడగొండ ప్రవీణ్ కుమార్,పర్లపెల్లి వినోద్, చొప్పదండి పట్టణ అధ్యక్షులు కొత్తూరి శ్రావన్, మాచర్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిబ్‌కో ఆధ్వర్యంలో చాకుంట లో పశు వైద్య శిబిరం



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 24 (అక్షరం న్యూస్ )

క్రిబ్ కో ఎరువుల కంపనీ ఆధ్వర్యం లో చాకుంట గ్రామంలో పశువుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ ఎరువుల కంపెనీ అనగానే కేవలం వారి వ్యాపార లాభాలే కాకుండా సామాజిక సేవలో భాగంగా రైతుల సౌకర్యార్థం ఈరోజు చాకుంట గ్రామంలో పశు వైద్య శిబిరం ను క్రిబ్ కో కంపెనీ వారు నిర్వహించడం చాలా సంతోషమని,ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఇలాగే సహకారం మా సంఘానికి ఎల్లవేళలా ఉండాలని ఆయన క్రిభ్కో కంపెనీ వారిని కోరారు. క్రిభ్ కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో ఎరువులు తెలిసీ తెలియక వాడకం ద్వారా భూమి లోని సారం దెబ్బతింటుందని,రైతులు కచ్చితంగా తమ పొలాల్లోని మట్టి నమూనాలు సేకరించి చొప్పదండి సహకార సంఘంలో అందజేస్తే మట్టి పరీక్షలు కంపెనీ వారి ద్వారా నిర్వహించి వాటి రిజల్ట్ అందజేస్తామని తద్వారా భూమిలో ఏవైతే లోపాలు ఉన్నాయో వాటికి తగ్గ ఎరువులు వాడి అధిక లాభాలు పొందాలని సూచించారు. అనవసరంగా ఎరువులు వాడి వాతావరణ కాలుష్యంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెడుతున్నారు,తక్కువ లాభాలు పొందుతున్నారని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రైతులు తాము వేసే పంట తాలూకు పెట్టుబడి,ఇతర ఖర్చులు రాసుకొని పంట చేతికి వచ్చాక అమ్మి వాటి తాలూకు డబ్బులు లెక్క చూసుకొని ఎంత లాభం వచ్చిందో కచ్చితంగా లెక్కలు చూసుకోవాలని తెలిపారు. దీని ద్వారా మనం ఎక్కడ ఎక్కువగా ఖర్చు చేశామో తెలుసుతుందని అనవసర ఖర్చులు తగ్గించుకోవడానికి వీలవుతుందని తెలిపారు.పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఏడాదికి రెండుసార్లు పశువులకు అవసరమగు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిబ్కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ్ నాయుడు, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి డైరెక్టర్ లంబు రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కల్లోజి జయమ్మకు ఘన నివాళలర్పించిన జిల్లా ప్రముఖులు





**టియు.డబ్ల్యు.జె జిల్లా అధ్యక్షుడు కల్లోజి ని పరామర్శించిన ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, కూనంనేని**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.24/ అక్షరం న్యూస్ బీ టియు.డబ్ల్యూ.జే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి జయమ్మ దశదినకర్మకు జిల్లా ప్రముఖులు



పాల్గొని జయమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కొత్తగూడెం పట్టణ లక్ష్మీదేవి పల్లి మండలం హేమచం ద్రపురంలో జరిగిన దశ దిశ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ,కొత్తగూడెం పట్టణ మరియు పాల్వంచ పట్టణ, దమ్మపేట మం డలం జర్నలిస్టులు పాల్గొని జయ మ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించి కల్లోజి శ్రీనివాస్ కుటుంభ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.



## కాట్నపెల్లి గ్రామం లో ఆయిల్ పామ్ శిక్షణ కార్యక్రమం

చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 24 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామము లో ఆయిల్ పామ్ శిక్షణ కార్యక్రమం



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సిఎచ్ రోహిత్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు వల్ల రెండిత ఆదాయం రావడం జరుగుతుందని, అంతేకాకుండా వరి పంట తప్ప అన్ని అంతర పంటలు సాగు చేస్కోవడం జరుగుతుందని అన్నారు.ఎరువులు పురుగుల మందులు తక్కువ వాడడం జరుగుతుందని,దీని వలన రైతు కు మంచి ఆదాయం రావడం జరువుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చొప్పదండి వీ.వంశీ కృష్ణ,ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,లోహియా కంపెనీ ప్రతినిధి భరత్ , ఫీల్డ్ ఆఫీసర్ వంశీ కృష్ణ, రైతులు పాల్గొన్నారు

## ఉపాధిహామీపనులగుర్తింపుపై గ్రామసభ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 24/అక్షరం న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పనుల గుర్తింపుపై ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మీసాన్ పల్లి గ్రామం లో గురువారం గ్రామసభను నిర్వహించిన ట్లుఎంపీఓ ప్రకాష్ తెలిపారు ఇందులో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన పనులను గుర్తించి తీర్మానించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ వినోద్ టిఎ ఆనంద్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి నీ పరామర్శించిన కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.24/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి ఇటీవల గుండెపోటుకి గురి కావడంతో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స తీసుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న జేబీ శౌరి నీ కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్య పరామర్శించి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరు కోటేశ్వరావు, సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వరరావు, ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కందుల వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు తోటా దేవి ప్రసన్న, కొత్తగూడెం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థులకు మెయింటినెన్స్ ఛార్జ్ భారాన్ని పెంచకండి

**వృత్తి విద్య నైపుణ్యమునకు దూరం చేసే ధోరణి అవలంబించోద్దన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి : ఎస్.కె.ఫహీమ్ దాదా**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.24/ అక్షరం న్యూస్ : ఒకేషనల్ ఓజేటి కోసం మెయింటెనెన్స్ చార్జ్ అని తీసుకొని విద్యార్థులకు భారాన్ని పెంచొద్దని కొత్తగూడెం జిజిహెచ్ అడిషనల్ సూపర్డెంట్ గారికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె.ఫహీమ్ దాదా మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు ఓజేటి కోసం ఒకేషనల్ విద్యార్థుల దగ్గర మెయింటినెన్స్ చార్జీలు అడగడం సరైనది కాదని, ఒకేషనల్ విద్య అభ్యసించే వారిలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ ,బీసీ మరియు మైనారిటీ విద్యార్థులు ఎక్కువ ఉన్నారని, 45 రోజుల ఓజేటీ కోసం మెయింటినెన్స్ ఛార్జ్ ద్వారా విద్యార్థులకు అధిక భారం అవుతుందని, వృత్తి విద్య నైపుణ్యమునకు దూరం చేసే ధోరణి అవలంబించోద్దని, ఆయన కోరారు. ఈ సమస్యపై సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లివిద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖయ్యూం, వినయ్, కిషోర్, శివ, రణధీర్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## తాళం పగలగొట్టి ఇండ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/అక్టోబర్ 24(అక్షరం న్యూస్)

గుర్తు తెలియని వ్యక్తులు చోరబడి అందిన కాడికి దోచుకేళ్లిన ఘటన గంభీరావుపేట మండలంలో జరిగింది మల్లారెడ్డిపేటకు చెందిన లక్ష్మి నర్సింలుకు చెందిన ఇంటిని కిరాయికి యిచ్చి హైదరాబాద్ వెళ్లారు.ఐతే దసరా పండగకు ఇంటికి రావడంతో బీరువాలో బంగారు గొలుసు, 15తులాల వెండి అభరణాలు భద్రపరచివెళ్లారు.గురువారం ఇంటికి తాళం కనిపించడంతో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో కి చోరబడి బీరువా తేరచి అందులో సుమారుగా 18750 విలువ గల అభరణాలు దోచుకెళ్లినట్లు తెలిపారు.అలాగే అదే గ్రామానికి చెందిన పాతూరి మల్లారెడ్డి బంధువుల ఇంట్లో శుభకార్యం ఉండటంతో ఇంటికి తాళం వేసి రెండు రోజులుగా అక్కడే ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడవేశారు. ఇంట్లో విలువైన వస్తువులు ఏమి దొరకపోవడంతో వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.పిర్యాదుల మేరకు ఎస్ఐ శివకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నగరపాలక సంస్థ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి...



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- శాస్త్రీయ విధానం ప్రకారం డివిజన్లకు పారిశుద్ధ్య సిబ్బంది కేటాయింపు..
- కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలి...
- కార్పోరేషన్ లో కొత్తగా ఒక అక్రమ నిర్మాణం జరిగినా అత్యంత కఠిన చర్యలు..
- పన్ను వసూళ్ల అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలి
- మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ లో నగరపాలక సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, డ్రైయిన్ల మరమ్మత్తు పనుల గుర్తింపు, పారిశుధ్య కార్మికుల హాజరు, అక్రమ నిర్మాణాల సర్వే, వాణిజ్య భవనాల పన్ను అసెస్మెంట్, పన్ను వసూలు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూలి నగరంలో డివిజన్ వారీగా కేటాయించిన పారిశుధ్య సిబ్బంది, ఎక్కువగా పారిశుధ్య ఇబ్బందులు వచ్చే డివిజన్, చెత్త తరలింపు చర్యలు మొదలగు వివరాలను తెలుసుకున్నారు. నగరంలో చాలా వరకు పారిశుధ్య సిబ్బంది లెక్కలు తప్పుగా నమోదవుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పద్దతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి డివిజన్ కు కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయి తనీఖీ సమయంలో తప్పనిసరిగా ఉండాలని, వారి హాజరు 95 శాతం పైగా ఉండాలని కలెక్టర్ అన్నారు. పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్దతిలో చేయాలని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించాలని, పారిశుధ్య ప్రణాళిక పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఇంటికి చెత్త బండి ఎప్పుడు వస్తుంది అనే షెడ్యూల్ తయారు చేయాలని, పారిశుధ్య సమస్యల కోసం సంప్రదించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ తో ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సానుకూలంగా, మర్యాదతో స్పందించే విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి నెల రోజులలో పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేయాలని అన్నారు. నగరం నగరపాలక సంస్థ పరిధిలో జ్యూస్ షాపులు, హోటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను, హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో 20 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన తేవాలని, నిబంధనల మేరకు ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు.

పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందించాలని, వారి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది, ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తే పారిశుధ్య నిర్వహణ మెరుగవు తుందని అన్నారు.లిటౌన్ ప్లానింగ్ విభాగంపై కలెక్టర్ సమీక్షిస్తూలి, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల సర్వే చేపట్టాలని, పునాదుల దశ, స్లాబ్ దశ, నిర్మాణం పూర్తయిన అక్రమ నిర్మాణాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, అక్కడ అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు డిస్ప్లే చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లు, కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ చేయాలని, ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు చేయవద్దని అన్నారు. రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, ముందుగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, హోర్డింగ్ బోర్డుల ముద్రణ వ్యాపారులకు కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎక్కడ బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ప్రదర్శించడానికి వీలులేదని స్పష్టమైన ఆదేశాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం మానవత్వంతో పని చేయాలని, ఎక్కడ నోటీసులు ఇవ్వకుండా ఎటువంటి కూల్చివేతలకు పాల్పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల గుర్తింపు విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అన్నారు. అక్రమ భారీ నిర్మాణాలు నిర్మించే సమయంలో ఆపకుండా ఏం చేస్తున్నారని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ పరిధిలో మరో అక్రమ కట్టడం జరిగితే సిబ్బంది పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిడులకు లొంగవద్దని అన్నారు. లిరెవెన్యూ వసూళ్లపై కలెక్టర్ సమీక్షిస్తూలి అక్రమ హోర్డింగులు, ఫ్లెక్సీలపై భారీగా ఫైన్ విధించాలని కలెక్టర్ తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో వసూళ్లు చేస్తున్న ఆస్తి పన్ను విలువ అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరా బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, మునిసిపల్ ఇఇ క్రిష్ణలాల్, ఏ.సి.పి. వసుంధర, పర్యవేక్షకులు విజయానంద్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, సి సెక్షన్ పర్యవేక్షకులు కె. శ్రీనివాస రావు, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, అకౌంట్స్, మెప్మా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి..



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి..
- పాలలో కొవ్వు శాతం పెంచేందుకు, వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి..
- ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం, పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మానవతా దృక్పథంతో పదివేల రూపాయల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్...



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 24( అక్షరంన్యూస్)

మానవతా దృక్పథంతో సొంత ఊరు వెళ్తున్న దాసరి రమాదేవి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదివేల రూపాయలు చెక్కును అందజేశారు.

మతిస్థిమితం నుంచి కోలుకున్న దాసరి రమాదేవి, తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులతో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ను కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పొంగులూరు గ్రామానికి చెందిన 35 సంవత్సరాల వయసు గల దాసరి రమాదేవి మతిస్థిమితం లేకుండా పెద్దగోపతి గ్రామంలో తిరుగుతుండగా, పోలీసు వారు అన్నం ఫౌండేషన్ కు ఆమెను అప్పగించగా, గత రెండున్నర సంవత్సరాలుగా బాగోగులు చూస్తూ చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం కోలుకొని కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగా, కుటుంబ సభ్యులను సంప్రదించి ఇప్పుడు సొంత ఇంటికి తీసుకు వెళుతున్నారని అన్నం ఫౌండేషన్ స్థాపకులు అన్నం శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు వివరించారు.దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారితో మాట్లాడి కుటుంబం నేపథ్యం వివరాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల చెక్కును అందజేశారు. మతి స్థిమితం కోల్పోయిన సమయంలో చికిత్స అందించి, మా కుటుంబ సభ్యులతో నన్ను చేర్చిన అన్నం ఫౌండేషన్ కు, మానవతా దృక్పథంతో సహకారం అందించిన జిల్లా కలెక్టర్ కు దాసరి రమాదేవి, ఆమె కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అన్నం ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నం శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## నవంబర్ 2 లోపు కళాశాల వసతి గృహాలకు ఫర్నిచర్ ఇతరత్రా సరఫరాకు టెండర్లు దాఖలు చేయాలి.....

**ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

నవంబర్ 2 లోపు ఖమ్మం జిల్లాలో ఉన్న 11 కళాశాల వసతి గృహాలకు డైనింగ్ టేబుల్స్, డైనింగ్ బెంచీలు, మైక్ సెట్స్, ప్రెషర్ కుకర్స్, అల్మారాలు, వెట్ గ్రైండర్స్ సరఫరాకు ఆసక్తి గల టెండర్ దారులు సీల్డ్ టెండర్లు దాఖలు చేయాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల టెండర్ దారులు టెండర్ ఫారం లను ఉప సంచాలకుల వారి కార్యాలయం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఖమ్మం నుంచి అక్టోబర్ 25 నుంచి నవంబర్ 2 వరకు కార్యాలయ పని వేళలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రుసుము చెల్లించి పొందాలని అన్నారు. సీల్డ్ టెండర్లను నవంబర్ 2 సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని, టెండర్లు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ భద్రాచలం సమక్షంలో నవంబర్ 4న మధ్యాహ్నం 12 గంటలకు తెరుస్తారని, పూర్తి వివరాలకు 9440640070, 9441908672 ఫోన్ నెంబర్లకు ఉప సంచాలకుల కార్యాలయం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం వారి కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -24(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శాస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందు ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణుల తో కలసి పార్టీ కార్యాలయం లో లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని అన్నారు.నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు వైద్య ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం మళ్ళీ ఆరోగ్యశ్రీ కార్యక్రమం లో 10లక్షల కు పెంచి పేదల కు వైద్యం అందేలా చూస్తున్నారని అన్నారు పార్టీలకతీతంగా అనారోగ్యంతో ఉన్న ఎవరైనా, ముఖ్యమంత్రి సహాయనిధి అప్లై చేసుకున్న వారికి వెంటనే, సహాయనిధి విడుదలవుతుందని తెలియజేశారు లబ్ధిదారులు

సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండల, పట్టణ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,గజ్జెల రాజు లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతా

- నీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత ఇస్తున్నాం
- త్రాగునీరు ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలి ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు
- రూ.33లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ అక్టోబర్.24/ అక్షరం న్యూస్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత ప్రాధాన్యతనిస్తూ, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం, నందతండా గ్రామపంచాయతీ పరిధిలోని హౌసింగ్బోర్డు కాలనీలో రూ.33లక్షల ఏడిపి నిధులతో నందతండా, బృందావనం గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించనున్న వాటర్ ట్యాంకు గురువారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ త్రాగునీరు సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలను, బస్తీలను గుర్తించామని, త్వరలో పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలతోపాటు గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలు ఉన్న మేజర్, మినీ నీటి పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని, వినియోగంలో లేని పథకాలకు మరమత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మిక వాడల్లో యాజమాన్యం నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాంక్ నిర్మాణాన్ని త్వరితగతిన నాణ్యతతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ కృష్ణ, అధికారులు తిరుమల్, భూమిక, పంచాయతి ప్రత్యేక అధికారి, స్థానిక నాయకులు వాసిరెడ్డి మురళి, రాంబాబు, పౌల్, గుండు శ్రీను, మహేష్, మాలోత్ మురళి, మంగీలాల్, శ్రీరామ్, రామోజీ, తులసీరామ్, మోహన్ రెడ్డి, మోహన్ రావు, తంబళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగుపై రైతులకు అవగాహన సదస్సు. ఏ డి ఏ....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 24/ అక్షరం న్యూస్:-

దమ్మపేట మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో రైతు వేదిక నందు అశ్వరావుపేట నియోజకవర్గం ఏ డి ఏ పి రవికుమార్,ఎంపీడీవో మాధవ రెడ్డి ఆధ్వర్యంలోగురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మునగ సాగుపై అధిక లాభాలు వస్తాయని ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో మునగ సాగు చేసి అత్యధిక లాభాలు ఆర్జించాలని, ఈ మధ్యకాలంలో చిన్నా, పెద్ద రక్తహీనతతో బాధపడుతున్నారని ఈ మునగ ఆకు వల్ల ఆరోగ్యపరంగా కూడా ఎంతో మేలు జరుగుతుందని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా వెదురును బయో ఫెన్సింగ్ వాడుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

**సంబంధిత శాఖఅధికారులు సమన్వయం తో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ : ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 24/అక్షరంన్యూస్:

వరిధాన్యం కొనుగోలు కేం ద్రాలవద్దరైతులకుమౌలికవసతులుకల్పించివరిధాన్యం సేకరణకు సిద్ధం కావాలని జి ల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోనిమి నీ సమావేశ మందిరంలో సంబంధిత అధి కారులతో వానాకాలం వరిధాన్యం కొనుగో ళ్లపై సమావేశాన్ని నిర్వహించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ.2320 బి గ్రేడ్ రకాని కి రూ. 2300,సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 రూపాయలను ప్రభుత్వం చెల్లి స్తుందనితెలిపారుసన్నరకం నింపినధాన్యం బస్తాలనుగుర్తించడానికి ఎర్రదారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలని దొడ్డురకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కు ట్టాలని రెండింటినీ వేరువేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలని తెలిపారురైతుల కు కొనుగోలు కేంద్రాలవద్ద త్రాగునీటివసతి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటుచేయాలని సూచించారు సంబంధిత శాఖల అధికారు లు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎ లాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆ దేశించారు ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లాగ్రామీణాభివృద్ధి అధి కారి సురేందర్ పౌరసరఫరాల జిల్లా మేనే జర్ రాజేందర్ జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య జిల్లా సహకార అధికారి రాంమోహా న్ డిపిఎం.రమేష్ బాబుతదితరులు పాల్గొ న్నారు

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు......

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**172 సీట్లకు గాను గురువారం నాటికి 53 సీట్లు ఖాళీ.. అదనపు కలెక్టర్...**



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 24( అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని, ప్రవేశానికి

ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా, 53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %డ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం %జూం://ఉఁ.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం జిల్లా జైలును సందర్శించిన లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి

**ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుంది :గొల్లపూడి భానుమతి**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.24/ అక్షరం లీగల్ న్యూస్‌బీ ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుందని లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గొల్లపూడి భానుమతి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం...తొలిసారి ఖమ్మం జిల్లా జైలు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకుని వారి సందేహాలకు తగిన సలహాలను సూచనలను చేసి వారికి న్యాయ చైతన్యం కల్పించారు. ఈసందర్భంగా భానుమతి మాట్లాడుతూ ఎవరైనా అర్హులైన విచారణ ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీని తగు జమానతులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టలేనట్లయితే అట్టివారికి అండర్ ట్రైల్ ప్రిజనర్స్ రివ్యూ కమిటీ ద్వారా తగు సహాయ సహకారాలను అందింప చేస్తామని, అదే విధంగా విచారణ ఖైదీలు తమ తమకేసులలో న్యాయవాదిని నియమించుకొనే స్తోమత లేని వారికి న్యాయ సేవధికార సంస్థ ద్వారా ప్రభుత్వ న్యాయవాదిని నియమింప చేస్తామని, ఈ విధంగా విచారణ ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టపల్లి నిరంజన్ రావు, ఖమ్మం జిల్లా జైలు సూపరింటెండెంట్ ఏ. శ్రీధర్, జైలరు జి లక్ష్మీనారాయణ, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 5న స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై ప్రజాభిప్రాయ సేకరణ

.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

నవంబర్ 5న స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని, దీనిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, మేధావులు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం స్వభావం ప్రభావాన్ని, సమకాలిన, క్షున్నమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించేందుకు ప్రత్యేక బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, నవంబర్ 5న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, కుల సంఘాలు ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని, ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను, అభ్యర్థనలను వ్రాతపూర్వకంగా వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం, ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ కి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాంనగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఐసీడీఎస్ అధికారులు



చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 24 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని రాంనగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి,సీడీపీవో కస్తూరి,సూపర్వైజర్ లు రమా శశి కిరణ్మయి, రేణుక, లు రాంనగర్ రాంనగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అలాగే గ్రోత్ పై రివ్యూ చేశారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇల్లందులో మద్యం విక్రయాలు

**మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న వైన్స్, సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి**

**బెల్టు షాపుల వల్ల మధ్యానికి బానిసలవుతున్న యువత: సేవాలాల్ సేన జిల్లా కమిటీ**



భద్రాద్రి జిల్లా/ ఇల్లందు/ అక్టోబర్.24 /అక్షరం న్యూస్‌బీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న వైన్స్, సిండికేట్ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఇల్లందు ఎక్సైజ్ ఎస్.ఐ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని, వైన్ షాపుల గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పోడుస్తూ వారు గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్, బీర్ బాటిల్ పై సుమారు 50 నుండి 60 రూపాయల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారని, మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి దళిత కూలీలు, వ్యవసాయ కార్మిక ఇతర మద్యం ప్రియులపై అధిక భారం పడుతుందని అన్నారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న అన్ని మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అక్కడ 1/ 70 యాక్ట్ , పీసా చట్టాలు అమలులో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగా గ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్టు షాపుల ద్వారా నిరక్షరాశులయిన అమాయక గిరిజనులను ఆసరా చేసుకొని, ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. మారుమూల గ్రామాలలో సైతం అర్ధరాత్రి సమయాల్లో కూడా మద్యం దొరకడం వలన గ్రామ ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మధ్యానికి బానిసలై గ్రామాలలో గొడవలకు కరణమవుతున్నారని, ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులలో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చూడాలని, లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ ,నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్, రమేష్ నాయక్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో సమగ్ర శిక్ష (%వూూా%) లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర (%వూూా%) ఎమ్మార్పీ మెసెంజర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరి రాష్ట్ర కోశాధికారి ఉపేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలని గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారు 13/9/2023 న టిపిసిసి అధ్యక్షుని హోదాలో హనుమకొండలో పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల (30) రోజులలో రెగ్యులర్ చేస్తామని ఆలోపే బేసిక్ పే(మినిమం టైం స్కేల్) అమలు చేస్తామని మీ సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఇప్పటికి రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు 169 మంది వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారు అయినా ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా ఇవ్వకుండా మరణించినా కూడా న్యాయం జరగలేదు ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా మీరిచ్చిన హామీ ప్రకారం మమ్మల్ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో సమ్మె నోటీస్ ఇస్తామని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ జిల్లా ముఖ్య సలహాదారు సురేష్ (డిఇఓ) ఆఫీస్ సైదమ్మ గారు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం. .



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

ఏన్కూర్ మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన రాయల వీరస్వామి, ఇస్సన్నపల్లి రాజారత్నం కుటుంబాలకు రాష్ట్ర హెల్త్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బోర్ర తిరుపతయ్య ఇరు కుటుంబాలకు 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. వీరస్వామి, రాజారత్నం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన రాష్ట్ర మెడికల్ ట్రాన్స్పోర్ట్ అధికారి బొర్రా తిరుపతయ్య మృతి చెందిన సంఘటన తెలుసుకొని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దశదిన కార్యక్రమాలకు ఆర్థిక సహాయంగా ఒక్క కుటుంబానికి 5000 చొప్పున 10000 రూపాయలు తిమ్మారావుపేట అంబేద్కర్ యూత్ సభ్యులచే సహాయం అందజేశారు.

## ఏనుకూరు మండలంలో చిరుత పులి పిల్ల కదలిక..





ప్రజల అప్రమత్తంగా ఉండాలని మైక్ ద్వారా ఫారెస్ట్ అధికారులు సూచన..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ఎన్కూర్ మండలం రేపల్లెవాడ గ్రామ సమీపంలోని వెనిగళ్ళ శ్రీహరి అనే రైతు మిర్చి తోటలో చిరుత పులి పిల్ల ..మిర్చి తోటలో చిరుత పులి పిల్ల కదలికలను సెల్ ఫోన్ లో వీడియో చిత్రీకరించిన రైతు ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసిన రైతు పాద ముద్రలు గుర్తించిన ఫారెస్ట్ ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావు సిబ్బంది. స్థానిక ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని మైకు ద్వారా ప్రచారం చేసిన ఫారెస్ట్ సిబ్బంది.

## ఇందిరమ్మ కమిటీల్లో రాజకీయ జోక్యం తగదు

**పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలం మంజూరు చేయాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /అక్టోబర్.24/ అక్షరం న్యూస్ : పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గుడివాడ రామలక్షణుల భవన్ లో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 3లక్షల జనాభా ఉన్న నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఏలా సరిపోతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు...? ఇంటి స్థలం లేక, ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు రాజకీయాలకు అతీతంగా వేయాలని, అలా కాకుండా కమిటీల ఎంపికకు సంబంధించి ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు సూచించిన తన అనుయాయుల పేర్లను సిఫారసు చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. ప్రతీ నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దద్దల కార్తీక్, రాయల పార్వతి, వేముల రమణ తదితరులు బీఎస్పీలో చేరారు. వారికి కామేష్ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, కాకటీ హుస్సేన్, గుగులోత్ సరోజ, పీక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రధానఉపాధ్యాయుడు పి గోవ ర్ధన్ గుప్తాను సన్మానించిన మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 24/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన పడిగెల గోవర్ధన్ గుప్తాగత 39 సం వత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకుఅమూల్యమైన సేవలనుఅందించి ఇటీవలపదవీ విరమణపొందినసందర్భంగా నాగిరెడ్డిపేటమాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి గురువారంఎల్లారెడ్డి విశ్రాంతఉద్యోగుల భవనంలో ఆయనకు మర్యాదపూర్వకం గాకలిసిశాలువాతోసన్మానించిపుష్పగుచ్ఛం అందించి పదవివిరమణ శుభాకాంక్షలు తె లిపారు ఈకార్యక్రమంలోవిశ్రాంత ఉపాధ్యయులుహనుమంత్ రెడ్డి రామకృష్ణ గౌడ్ కృ ష్ణమూర్తిగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## మెనూర్ గ్రామంలో స్వచ్ఛందంగా బందు పాటించిన దుకాణదారులు



మద్నూర్ / అక్టోబర్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో అన్ని వర్గాల వారు బందుకు మద్దతిస్తూ స్వచ్ఛందంగా వారి యొక్క దుకాణాలను బందు నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి గ్రామంలో ఉన్నటువంటి షాపులు పూర్తి స్థాయిగా బందు నిర్వహించారు. గ్రామానికి చెందిన హిందూ సంఘాలు బందు కు మద్దతు పలుకడం తో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు మినహించి అన్ని దుకాణదారులు బంద్ పాటించారు. హైదరాబాద్ లో జరిగినటువంటి సంఘటన కు కారకులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శిక్షించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలలపై ఇలాంటి సంఘటనలు జరగకుండా దృష్ట శక్తులను పక్కడిబందిగా శిక్షించి రాష్ట్రాన్ని ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కోరారు. ఉదయం నుండి మార్కెట్ ఆవరణం తో పాటు గ్రామంలోని పలు విధులలలో ఉన్నటువంటి చిన్నపటి దుకాణాలు బందు ఉండటం తో బందు నిర్వహణ విజయవంతం కావడం జరిగింది. బందు నిర్వహణ నిరసనలో హిందూ సంఘాలు పాల్గొన్నారు. బందు సహకారం అందించిన అన్ని వర్గాల వారికి హిందూ సంఘాలు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## హైబ్రిడ్ మొక్కజొన్న వేసే రైతులు కంపెనీతో అగ్రిమెంట్ బాండ్ తీసుకోవాలి..

ఏ.డి తుమ్మలపల్లి కరుణశ్రీ



ఖమ్మం/ వైరా అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

గురువారం వైరాలో తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వైరా వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ మాట్లాడుతూ...వైరా డివిజన్ పరిధిలో గల వైరా, కొనిజర్ల ,ఏన్కూరు ,సింగరేణి మండలాల పరిధిలోని హైబ్రిడ్ మొక్కజొన్న పంటఎక్కువగా సాగు చేస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ వైరా డివిజన్ వారి సూచనలు...రైతు సోదరులు హైబ్రిడ్ మొక్కజొన్న విత్తన కంపెనీలతో అగ్రిమెంట్ బాండ్ రాయించుకోవాలని, బాండ్ రాసి ఇచ్చిన కంపెనీల విత్తనాలను మాత్రమే కొని సాగు చేసుకోవాలని , విత్తనములో ఏదైనా తేడా వస్తే పంట జరిగిన నష్టం కోసం అగ్రిమెంట్ బాండు లేని చో కంపెనీ వారిపై ఎలాంటి చర్య తీసుకో లేరని. రైతులు నష్టపోతారని ,అందుకోసమే రైతులు ప్రైవేట్ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తన కంపెనీలతో కంపల్సరిగా అగ్రిమెంట్ బాండ్ రాయించుకోవాలని రైతులకు వ్యవసాయ శాఖ రైతులకు విజ్ఞప్తి చేశారు.

# కుటుంబం అంతా జగన్..మాయ !

అక్టోబర్ 24 (అక్షరంన్యూస్)

జగన్ అంతరంగం ఏమిటో బయటపడ్డది. చెల్లికి తల్లికి వాటా చెల్లించకుండా కేసులు వేసిన ఘనుడు ..ప్రజలకు మేలు చేస్తాడని, చేశాడని అనుకోవడం భ్రమే అవుతుంది. నీకింత..నాకింత అన్న చందంగా ఐదేళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ ఓ మంచి నేతగా మాత్రం నిరూపించుకోలేక పోయారు. అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎపిని దేశంలోనే అగ్రభాగానా నిలిపే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయలేదు. రాజధాని అన్నది లేకుండా చేశారు. అభివృద్ధి అన్నది లేకుండ ఆచేశారు. బటన్ నొక్కుడే అభివృద్ధి అని భ్రమింప చేశారు. విశాఖలో రాజసౌధాలు నిర్మించుకున్నారు. తానే మళ్లీ ముఖ్యమంత్రి అయి..అందులో విలాసాలు సాగించాలని అనుకున్నారు. ఇలా చెప్పకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ప్రజలను ఓటింగ్ యంత్రాలుగా గుర్తించి వారికి తాయిలాలు పంచి, వారినుంచి ఓట్లు పొందాలని చూశారు. కానీ ప్రజలు జగన్ నైజాన్ని గమనించి గట్టిగా బుద్ది చెప్పారు. ఇంతటి వికృత ప్రవర్తన కలిగిన వ్యక్తి.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును భ్రష్టు పట్టించారు. తండ్రిలా జగన్ ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ప్రజలను దూరం పెట్టారు. ఇప్పుడు అధికారం పోగానే నా ప్రజలో అంటూ పాలోమని పోవడం..పరామర్శించడం మాత్రం నేర్చుకున్నారు. ఇలా నమ్మిన ప్రజలే జగన్ను గద్దె నెక్కించిన పాపానికి ఐదేళ్లపాటు అష్టకష్టాలు అనుభవించారు. రాజధాని లేకుండా పోయింది. అడుగు మేర రోడ్డు కూడా పడలేదు. లిక్కర్, ఇసుక, భూముల దోపిడీ జరిగింది. ఈ విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇంతలా విపరీత ప్రవర్తన ఉన్న జగన్ తన చిన్నాన్న మర్డర్ కేసును తేల్చాలని ఏనాడూ భావించలేదు. ఇప్పుడు కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదు. అందుకే జగన్ చుట్టూ ఇలాంటి వారే చేరారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే వైకాపా అధినేత వై.ఎస్.జగన్మోహన్రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాట తప్పి, మడమ తిప్పారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకుని మరీ ఇప్పుడు తూచ్ ఇవ్వనుపో అన్నారు. రాజకీయంగా విభేదించారన్న కారణంగా తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై ఏకంగా కోర్టుకెక్కారు. షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీశారని, ఆమెకు తనపై ప్రేమ లేదని తేలిందని, అందువల్ల చెల్లికి ఇచ్చిన గిఫ్ట్డీడ్ను రద్దు చేసుకుంటున్నానని వెల్లడించారు. ఆమెను దూరం పెట్టిందే జగన్. ఆమెను రాజకీయంగా దూరం చేసి, ఏకాకిని చేసిన తరవాతనే షర్మిల తెలంగాణలో కాలు మోపారు. తల్లిని పార్టీ బాధ్యతల నుంచి దూరం చేశారు. ఇవన్నీ కూడా కావాలనే చేసిన జగన్ ఇప్పుడు ఆస్తుల విషయంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అనుకోవడం మనదే తప్పు. జగన్ ప్రజల ఆస్తులనే తనవిగా చేసుకున్న తీరును గత ఐదేళ్లలో చూశాం. ఎపిని 50 ఏళ్లపాటు వెనక్కి నెట్టారు. ఫ్యూడల్ మనస్తత్వంతో పాలన చేసే వారికి తరతమ భేదాలు ఉండవు. అందుకే ఇప్పుడు ఇంట్లోనూ వాటాలు, ఆస్తుల గొడవలు సృష్టించారు. ఇలాంటి వారు ఎంతకైనా తెగిస్తారని షర్మిల అంటూనే ఉన్నారు. ప్రేమానుబంధాలతో ఆస్తుల్లో వాటా ఇచ్చారన్న కృతజ్ఞత లేకుండా షర్మిల తనకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిందని జగన్, భారతిలు పేర్కొన్నారు. అంతేగాకుండా అవాస్తవాలు, తప్పుడు ప్రకటనలు చేశారని పేర్కొన్నారు. ఈ చర్యలు తనను రాజకీయంగా వ్యతిరేకించడంతోపాటు వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీశాయన్నారు. అంతేగాకుండా అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ప్రభావం చూపి ప్రేమ, అనుబంధాలను తగ్గించేలా చేశాయన్నారు. రాజకీయ ప్రేరేపితు రాలైన చెల్లె వ్యక్తిగతంగాను బురద చల్లారని, దీంతో ఆవేదనకు గురైన తాను తమ మధ్య ఎలాంటి ప్రేమ

మిగలలేదని గుర్తించినట్లు తెలిపారు. అందుకే చెల్లికి ఇవ్వాలన్న వాటాలు ఇవ్వడానికి చేసిన అవగాహన ఒప్పందం, తల్లికి గిఫ్ట్డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. షర్మిల దురుద్దేశపూరిత చర్యల ద్వారా వాటాల బదలాయింపు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. నిజమే రేపు..ఓటర్లు కూడా తమకు ఓటేయలేదని వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పించబోనని కూడా జగన్ చెప్పే ఆస్కారం ఉంది. జగన్ ప్రవర్తనను గుర్తించి ఓటర్లు ఇప్పటి నుంచే జాగ్రత్తగా ఉండాలి. తన ప్రయోజనాలకు భిన్నంగా ఉండే ఎవరిని కూడా జగన్ క్షమించరు. వారు కుటుంబ సభ్యులైనా, రాజకీయ నేతలైనా, ప్రజలైనా జగన్కు ఒక్కటే. ఐదేళ్ల పాలనలో ఇదే అనుసరించారు. ఇప్పుడు కుటుంబంలో అనుసరిస్తున్నారు. చెల్లి షర్మిలకు ఆస్తి పంపకాల్లో భాగం ఇవ్వడానికి కుదిరిన ఒప్పందంలో భాగంగా ట్రస్టీగా తల్లి విజయమ్మ పేరుతో గిఫ్ట్డీడ్ చేసిన జగన్ ఇప్పుడు దాన్ని రద్దు చేసుకుంటానంటున్నారు. గిఫ్ట్డీడ్లో పేర్కొన్న ఆస్తులను ఆటంకాలు లేకుండా అనుభవించవచ్చని, ఇందులో దాతతోపాటు ఎవరూ జోక్యం చేసుకోరనేది ఒప్పందంలో కీలకాంశం. అయితే తనతో సహా ఎవరూ ఆస్తి పంపకాల్లో జోక్యం చేసుకోరని హామీ ఇచ్చాక దానికి విరుద్ధంగా రద్దు చేసుకోవడం చెల్లదని న్యాయనిపుణులు చెబుతున్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా.. సోదరుడు జగన్ అన్యాయం చేశారని మరోవైపు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అరకొర ఆస్తులిచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, ఆస్తుల పంపకానికి సంబంధించి తనతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే.. జగన్కు, అవినాష్రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మొత్తంగా జగన్ ఆస్తుల గొడవ కారణంగా ఆయన మనస్తత్వం ప్రజలకు అర్థం అయివుండాలి. ఐదేళ్లుగా అనుభవంలోకి వచ్చి ఉండాలి. అందువల్ల ఎపి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. జగన్ లాంటి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజకీయాల్లో త్యాగాలు చేయని వారిని కూడా ప్రజలు ఆదరించరాదు.

## కెనడా ప్రధాని ట్రుడోపై అసంతృప్తి జ్వాల

**వివాదమవుతున్న పలు నిర్ణయాలు**

**సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిరసన గళం**

**వచ్చే ఎన్నికల్లో విజయం అనుమానమన్న సర్వే**

న్యూఢిల్లీ,అక్టోబర్24((అక్షరంన్యూస్)

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రకటనలు దేశంలో తీవ్ర అసంతృప్తిని కలుగ చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ వ్యతిరేక వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అందుకే ఆయన రాజీనామా చేయాలని 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఓ క్లోజ్డ్డోర్ సమావేశం నిర్వహించింది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతినడానికి ప్రధాని ట్రూడో వైఖరే కారణమని అందులో సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనిపై ట్రూడో సన్నిహితుడిగా పేరున్న ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ ఇది చాలా రోజులుగా నలుగుతున్న విషయం. ప్రజలు దీనిని బయటపెట్టడం అవసరం. ఎన్నికల్లో ఏం జరిగింది అనే విషయాన్ని ఎంపీలు నిజాయతీగా ప్రధానికి వెల్లడించారు. ఆయనకు వినడం ఇష్టం ఉన్నా లేకపోయినా వారు మాత్రం చెప్పేశారని రిపోర్టర్ల వద్ద వ్యాఖ్యానించారు. ట్రూడో

రాజీనామా చేయాలన్న లేఖపై మొత్తం 153 మంది ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని కెనడా బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. అక్టోబర్ 28 వరకు డెడ్లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి ఇది మరింత సవాలుగా మారనుంది. జూన్, సెప్టెంబర్ ఎన్నికల్లో లిబరల్స్ బలమైన రెండు స్థానాలను కోల్పోయారు. అంతేకాదు.. పార్టీ వచ్చే ఎన్నికలకు చేసే సన్నాహాలు కూడా దారుణంగా ఉన్నాయని ఎంపీలు అభిప్రాయపడ్డారు. పార్టీ ఎంపీ ఎరిస్కిన్ స్మిత్ మాట్లాడుతూ పరిస్థితులను చక్కదిద్దడానికి ట్రూడోకు ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. మీ సహచరులు అసంతృప్తి వ్యక్తంచేసినప్పుడు దానిని వినడం చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశ సమయంలో ట్రూడో విలేకర్లతో మాట్లాడుతూ తాము బలంగా, సమష్టిగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలకు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు. చాలాకాలం లిబరల్స్తో కలిసి ప్రభుత్వాన్ని నడిపిన ఎన్డీపీ కూడా ఈసారి బ్రిటిష్ కొలంబియా ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతింది. అక్కడ కన్జర్వేటివ్ పార్టీ ఎవరూ ఊహించని స్థాయిలో బలపడింది. ఇటీవల నానోస్ రీసెర్చ్ సర్వేలో అక్టోబర్ 15 నాటికి ప్రజల్లో 39శాతం మద్దతు కన్జర్వేటివ్లకు ఉండగా.. లిబరల్స్కు కేవలం 23శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. ఇక న్యూడెమోక్రాట్స్కు 21శాతం మంది సానుకూలంగా ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకొని భారత ప్రభుత్వ ఏజెంట్లు పనిచేస్తున్నారని, వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగులతో సంబంధాలున్నాయని కెనడా ఆరోపిస్తోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609